నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 08-01-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 328 | పేజీలు: 4 | వెల: రూ.1/-

సుప్రీంకోర్టులో కేటీఆర్ పిటిషన్

ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో హైకోర్టు తన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేయడంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కేటీఆర్ తరఫు న్యాయవాది మోహిత్ రావు సుప్రీంకోర్టు రిజిస్ట్రీలో పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు క్వాష్ పిటిషన్ కొట్టివేయడంతో కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళతారని వార్తలు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం ముందే కేవియట్ దాఖలు చేసింది.

రేవంత్ రెడ్డి చేసే అబద్ధపు ప్రచారాలు

కేటీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసే అబద్ధపు ప్రచారాలు నిలబడవని, తమ పార్టీ నేతపై ఎంత దుష్ప్రచారం చేసినా ప్రజలు విశ్వసించరని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కేటీఆర్ తెలంగాణ కోసమే పని చేశారన్నారు.

రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

- బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండించిన కిషన్ రెడ్డి, రాజాసింగ్
- బీజేపీ తలుచుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డు మీద తిరగలేరని హెచ్చరిక
- పోలీసులను వెంట తీసుకొచ్చి మరీ రాళ్లు విసిరారని ఆగ్రహం

హైదరాబాద్,జనవరి07,(నిజం చెపుతాం) బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. యూత్ కాంగ్రెస్ నేతలు బీజేపీ కార్యాలయంపై దాడి చేయడాన్ని కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బీజేపీ తలుచుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డు మీద తిరగలేరని హెచ్చరించారు. పోలీసులను వెంట తీసుకొచ్చి మరీ బీజేపీ కార్యాలయంపై రాళ్లు విసిరారని, పోలీసుల తీరు ఇలా ఉంటే ఎలా? అని ప్రశ్నించారు. ఇలాంటి దుర్మార్గాలకు కేరాఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్ మారిందని కిషన్ రెడ్డి విమర్శించారు.

ప్రజాస్వామ్యంలో హింస, భౌతిక దాడులకు తావులేదన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయా? అని రాజాసింగ్ ప్రశ్నించారు.

మెట్రో మార్గాలకు భూసేకరణ పూర్తి చేయాలి

- సిటీ మెట్రో కారిడార్లకు డీపీఆర్‌లు సిద్ధం చేయాలి

- ఏప్రిల్ నెలాఖరు వరకు టెండర్లు పిలవాలి
- ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- జంక్షన్లోనే అన్ని సదుపాయాలు కల్పించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జనవరి07,(నిజం చెపుతాం): శామీర్ పేట్, మేడ్చల్, ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్లకు మార్చి నెలాఖరు నాటికి డీపీఆర్ లు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వీటికి ఏప్రిల్ నెలాఖరు వరకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు. మెట్రో రైలు విస్తరణ, రేడియల్ రోడ్లు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు..శంషాబాద్ విమానాశ్రయం ఫ్యూచర్ సిటీ (40 కి.మీ.), జేబీఎస్- శామీర్ పేట్ (22 కి.మీ.), ప్యారడైజ్ - మేడ్చల్ (23 కి.మీ.) మెట్రో మార్గాలకు భూసేకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు.

ఎలైన్మెంట్ రూపొందించే సమయంలో క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలన్నారు. ఆ మార్గాల్లో ఉన్న ఫ్లైఓవర్లను దృష్టిలో ఉంచుకొని మెట్రో ఎలైన్మెంట్ రూపొందించాలన్నారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని వీలైనంత త్వరగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. శామీర్పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభం కావాలని సీఎం సూచించారు. రెండు మెట్రోలు ప్రారంభమయ్యే చోట భారీ జంక్షన్ ఏర్పాటు చేసి.. అక్కడ అధునాతన వసతులను సమకూర్చాలని సూచించారు. ఆయా ప్రాంతాల వారు ప్రతి పనికి నగరంలోకి వచ్చే సూచించారు. రెండు మెట్రోలు ప్రారంభమయ్యే చోట భారీ జంక్షన్ ఏర్పాటు చేసి.. అక్కడ అధునాతన వసతులను సమకూర్చాలని సూచించారు. ఆయా ప్రాంతాల వారు ప్రతి పనికి నగరంలోకి వచ్చే అవసరం లేకుండా ఆ జంక్షన్లోనే అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. జంక్షన్ కు సంబంధించిన సమగ్ర ప్రణాళికలను తయారు చేయాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాస రాజు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు

- ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం
- బుద్ధ భవన్‌లోని బీ-బ్లాక్‌లో త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- ఇప్పటికే హైడ్రాకు విస్తృత అవకాశాలు కల్పిస్తూ గెజిట్

హైదరాబాద్,జనవరి07,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైడ్రా పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలోని బుద్ధ భవన్ బీ-బ్లాక్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలో ఇక్కడ పోలీస్ స్టేషన్ ఏర్పాటు కానుంది. హైడ్రాకు విస్తృత అధికారాలను కల్పిస్తూ ఇప్పటికే ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. హైదరాబాద్ పరిధిలోని చెరువులు, ఇతర ఆస్తులను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసింది. అయితే, హైడ్రా ఏర్పాటుపై ప్రశ్నలు వచ్చాయి. దీంతో జీహెచ్ఎంసీ చట్టం 1955ను సవరించారు. చెరువులు, ఆస్తులను కాపాడేందుకు అధికారిని లేదా సంస్థను ఏర్పాటు చేసే అధికారాన్ని ప్రభుత్వానికి కట్టబెడుతూ జీహెచ్ఎంసీ చట్టంలో 374 బి సెక్షన్‌ను చేర్చారు.

నేనే తప్పు చేయలేదు... ఎలాంటి విచారణకైనా సిద్ధమే

భారత న్యాయవ్యవస్థపై విశ్వాసం ఉంది

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,జనవరి07,(నిజం చెపుతాం) ఫార్ములా ఈ-కార్ రేసులో తాను తప్పు చేయలేదని, ఎలాంటి విచారణకైనా తాను సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని... భారత న్యాయస్థానాలపై తనకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని నందినగర్‌లో గల తన నివాసంలో ఆయన మాట్లాడుతూ... తనపై పెట్టిన కేసు కక్ష సాధింపు చర్య అని తెలిసినా ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యానన్నారు.

తనపై పెట్టింది అక్రమ కేసు అని, రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. అవినీతిపరులకు ఇతరులు ఏం చేసినా అవినీతిగానే కనిపిస్తుందన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసు వ్యవహారంలో పైసా అవినీతి జరగలేదన్నారు. తెలంగాణ ఇమేజ్‌ను పెంచేందుకే ఫార్ములా ఈ-రేస్ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. రేవంత్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకొని తనపై కేసు పెట్టారని ఆరోపించారుతన లాయర్‌తో కలిసి విచారణకు హాజరవుతానంటే వద్దని చెబుతున్నారని మండిపడ్డారు. హైకోర్టు అనుమతిస్తే తమ న్యాయవాదులతో కలిసి ఏసీబీ విచారణకు హాజరవుతానన్నారు. సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తామన్నారు. దుర్మార్గుల నుంచి చట్టపరంగా రక్షణ కోరుతున్నానన్నారు. ఏసీబీ అధికారులు తన హక్కులకు భంగం కలిగేలా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీకి చెందిన పట్నం నరేందర్ రెడ్డి విచారణలో ఇవ్వని స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు చెప్పారని, తన న్యాయవాది రాకుంటే తన విషయంలోనూ అలాగే చేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. అందుకే న్యాయవాదుల సమక్షంలో విచారణ కోరామన్నారు. చివరకు న్యాయం గెలుస్తుందని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి తనపై విమర్శలు చేయడాన్ని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా... కేటీఆర్ స్పందించారు.

పాపం ఆయనకు కొత్తగా మంత్రి పదవి రావడంతో ఆ ఉత్సాహంతో ఆగడం లేదని ఎద్దేవా చేశారు. ఎవరి వద్ద రియల్ ఎస్టేట్ భూములు లాక్కున్నారు, ఏయే భూములు 30 శాతం నుంచి 40 శాతం రాయించుకున్నారో అన్నీ బయటకు వస్తాయన్నారు.

టిబెట్ పీఠభూమిలో భారీ భూకంపం...

- 7.1 తీవ్రతతో భారీ భూకంపం
- 95 మంది మృతి

శక్తిమంతమైన భూకంపం నేడు టిబెట్ ను కుదిపేసింది. రిక్టర్ స్కేలుపై 7.1 తీవ్రత నమోదైన ఈ భూకంపం కారణంగా 95 మంది మృత్యువాత పడ్డారు. 130 మంది గాయపడ్డారు. నేపాల్ సరిహద్దుకు సమీపంలో టిబెట్ పీఠభూమిలో నేటి ఉదయం భూకంపం సంభవించింది. టిబెట్ లోని షిజాంగ్ నగరానికి సమీపంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం ఉన్నట్టు యూఎస్ జియోలాజికల్ సర్వే (యూఎస్ జీఎస్) గుర్తించింది. ఒక్కసారిగా భూమి ఊగిపోవడంతో ప్రజలు ఇళ్లలోంచి పరుగులు తీశారు. అనేక భవనాలు నేలమట్టం అయ్యాయి. భారీ భూకంపం తర్వాత టిబెట్ భూభాగంలో భూమి దాదాపు 50 సార్లు కంపించింది. వీటి తీవ్రత రిక్టర్ స్కేలుపై 5కి లోపే నమోదైంది. శక్తిమంతమైన భూకంపం నేడు టిబెట్ ను కుదిపేసింది. రిక్టర్ స్కేలుపై 7.1 తీవ్రత నమోదైన ఈ భూకంపం కారణంగా 95 మంది మృత్యువాత పడ్డారు. 130 మంది గాయపడ్డారు.

సెలవులు ప్రకటించిన తెలంగాణ ఇంటర్ బోర్డు

హైదరాబాద్,జనవరి07,(నిజం చెపుతాం) తెలంగాణ ఇంటర్ బోర్డు సంక్రాంతి సెలవులను ప్రకటించింది. నాలుగు రోజుల పాటు ఇంటర్ కాలేజీలకు సెలవులు ఇస్తూ ప్రకటనను విడుదల చేసింది. సంక్రాంతి పర్వదినం సందర్భంగా జనవరి 13 నుంచి 16 వరకు ఇంటర్ కాలేజీలకు సెలవులు ఇస్తున్నట్లు ప్రకటించింది. కాలేజీలు తిరిగి జనవరి 17న తెరుచుకుంటాయని ఆ ప్రకటనలో తెలిపింది.

కాంగ్రెస్ పార్టీ కొత్త కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవానికి సిద్ధం

న్యూఢిల్లీ,జనవరి07,(నిజం చెపుతాం) న్యూఢిల్లీలోని కోట్ల మార్గ్‌లో నిర్మించిన కాంగ్రెస్ పార్టీ నూతన ప్రధాన కార్యాలయం 'ఇందిరా భవన్' జనవరి 15న ప్రారంభం కానుంది. ఈ కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ఆ రోజు ఉదయం 10 గంటలకు అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సహా పలువురు సీనియర్ నాయకులు హాజరవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధునీకరణ దిశగా ఈ కార్యాలయ నిర్మాణం ఒక ప్రధానమైన ముందడుగుగా పార్టీ భావిస్తోంది. నూతన భవనం గురించి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, ఈ కార్యాలయం ఆధునాతన సౌకర్యాలతో రూపొందించబడినట్లు, ఇది పార్టీ పరిపాలన, వ్యూహాత్మక కార్యకలాపాలకు కేంద్రబిందువుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కొత్త భవనం పార్టీ భవిష్యత్ దృక్పథాన్ని ప్రతిబింబించడంతో పాటు, దాని చారిత్రక వారసత్వానికి కూడా గుర్తుగా నిలుస్తుందని ఆయన వివరించారు.

భారత్‌లో మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు...

- భారత్ లో పర్యటిస్తున్న సత్య నాదెళ్ల బెంగళూరులో కీలక ప్రకటన

బెంగళూరు,జనవరి07,(నిజం చెపుతాం) మైక్రోసాఫ్ట్ సంస్థ భారత్‌లో 3 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనున్నట్లు కంపెనీ ఛైర్మన్, సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. క్లౌడ్ సేవలు, కృత్రిమ మేధ (ఏఐ) సామర్థ్యాలు, డేటా సెంటర్ల విస్తరణ వంటి రంగాల్లో ఈ పెట్టుబడిని వినియోగించనున్నట్లు ఆయన తెలిపారు. 2030 నాటికి 10 మిలియన్ల మందికి ఏఐ స్కిల్స్‌పై శిక్షణ అందించడమే ఈ పెట్టుబడితో సంస్థ ముందుకు తీసుకెళ్లే మరో ముఖ్య లక్ష్యంగా ఆయన వెల్లడించారు. సత్య నాదెళ్ల మంగళవారం నాడు బెంగళూరులో నిర్వహించిన కార్యక్రమంలో ఈ కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న ఆయన, సోమవారం నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏఐ రంగంలో భారత్‌ను ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను నిలపాలన్న ప్రధాని మోదీ లక్ష్యాన్ని సాకారం చేసేందుకు



మైక్రోసాఫ్ట్ తమ స్థాయిలో తోడ్పాటును అందిస్తుందని నాదెళ్ల స్పష్టం చేశారు. భారత నైపుణ్యాలపై తన ప్రత్యేక అభిప్రాయాలను వ్యక్తం చేసిన సత్య నాదెళ్ల, భారతీయ నిపుణులు కొత్త నైపుణ్యాలను అభ్యసించడంలో ప్రథమ స్థానంలో ఉన్నారని కొనియాడారు. పెరిగినప్పటికీ, భారత్‌లో ఈ వృద్ధి 122 శాతం ఉందని నాదెళ్ల పేర్కొన్నారు.

ధనుర్మాస వేడుకల్లో సింహాసన పాశురం పూజలు

మిర్యాలగూడ జనవరి 7 (నిజం చెపుతాం న్యూస్) ధనుర్మాస వేడుకల్లో రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మి మందిరంలో మంగళవారం సింహాసన పాశురం నిర్వహించారు. రంగనాథ స్వాముల వారిని సింహాసనం పై అలంకరించారు. పట్నం పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి తిరుప్పావై పారాయణ చేశారు కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి నరేందర్. కోశాధికారి మట్టయ్య జానకి రాముడు శ్రీనివాస బాబు, విక్రమ్, పద్మ భవాని కళ్యాణి సుకన్య తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు

ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

-సాత్విక్ కుటుంబానికి ఊరట

మిర్యాలగూడ జనవరి 7 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ గాంధీ పార్క్ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి దాసరి సాత్విక్ ఇంటి ఆస్తి అగ్నిప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న వెంటనే పాఠశాల ఉపాధ్యాయులు సత్వర చర్యలు చేపట్టారు. ప్రధానోపాధ్యాయులు కురువ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రవీణ్, రామ్ రెడ్డి, పార్వతి, నిర్మల, వెంకటరమణ చారి, ఎలీషా, రమేష్, పద్మ, సలీమా, సరిత, రజిత, సైదులు, వెంకన్న, సంధ్య, జ్యోతి, మధు, సౌమ్య, శ్రీనివాస్, కిరణ్, నాగమణి తదితరులు సమిష్టిగా కలిసి రూ. 6,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసా కల్పించారు. అలాగే, బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు దైద శ్రీనివాస్, సభ్యులు అవిరెండ్ల సందీప్ కుమార్, చిలుముల చిన్న వెంకటి, కత్తుల అవినాష్, దైద పవన్ తదితరులు కూడా సంఘీభావం వ్యక్తం చేస్తూ సాత్విక్ కుటుంబానికి మద్దతుగా నిలిచారు. అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయి విషాదంలో మిగిలిన కుటుంబానికి పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక యువజన సంఘాలు అందించిన సహాయం ఊరటనిచ్చింది.

డిండి ఎత్తిపోతాలకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి హర్షనీయం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి బాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,జనవరి,7(నిజం చెపుతాం):డిండి ప్రాజెక్టు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని,డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఎదుల రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి ఫలితంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నిర్ణయం తో మునుగోడు నియోజకవర్గం లో తాగు సాగునీటి సమస్యలు పరిష్కారమవుతారని యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం జాక్కిడి బాల్రెడ్డిఆశాభావం వ్యక్తం చేశారు. డిండి లో ఏర్పాటు చేసిన నీటిపారుదల సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి వల్లనే ఈ ప్రాజెక్టును అంకురార్పణ దాల్చిందని డిండి ఎత్తిపోతల ఎదుళ్ల రిజర్వాయర్ నుండి నీటిని తరలించే అలైన్మెంట్ రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించటం చారిత్రాత్మకమైన నిర్ణయమని నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,కృషి ఫలితం,ఐబి అధికారుల సహకారంతో ఈ ప్రాజెక్టు పూర్తయి ప్రజల,రైతంగా చిరకాల కోరికలు నెరవేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నారాయణపురం మండలం మాజీ అధ్యక్షులు నయీమ్ షరీఫ్, సూరపెల్లి మోహన్,బొడ్డు పెల్లి లోకనాదం, తదితరులు పాల్గొన్నారు

కలెక్టర్ కి వినతిపత్రం అందించిన గోరసేన

తుర్కపల్లి, జనవరి 07(నిజం చెపుతాం) : బంజారా ఆరాధ్య దైవం అయినా శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 రోజున గవర్నమెంట్ హాలిడే గా ప్రకటించాలని గొరసేన ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతు రావు కి వినతిపత్రం అందించిన గోరసేన జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్. ఈ కార్యక్రమంలో గోరసేన జిల్లా ఉపాధ్యక్షులు దిరావత్ రవి నాయక్,దిరావత్ వెంకటేష్ నాయక్, బానోత్ నరేందర్ నాయక్,గూగులోత్ నరేందర్ నాయక్,రామావత్ వీరన్న నాయక్,గుగులోత్ వెంకటేష్ నాయక్,బానోత్ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిజంలో ఆదర్శప్రాయుడైన అద్దంకికి జర్నలిస్టుల నివాళులు

మిర్యాలగూడ, జనవరి 7(నిజం చెబుతాం న్యూస్) మిర్యాలగూడలో జర్నలిజానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచిన స్వర్గీయ అద్దంకి నాగేశ్వరావు వర్ధంతి సందర్భంగా ప్రముఖ వైద్యులు, సామాజికవేత్త డాక్టర్ జై రాజు మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల కోసం ఆయన అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్పి క్యాంపులోని ప్రెస్ క్లబ్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో నాగేశ్వరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. డాక్టర్ జై రాజు మాట్లాడుతూ, మిర్యాలగూడ ప్రెస్ క్లబ్ స్థాపనకు ప్రధాన కారణం అద్దంకి నాగేశ్వరావు అని, పేద జర్నలిస్టులకు చేయూతనిచ్చి వారికి ప్రోత్సాహం అందించిన ఘనత ఆయనకే దక్కుతుందని వివరించారు. సీనియర్ జర్నలిస్టు హమీద్ మాట్లాడుతూ, తన సహచరుడైన అద్దంకి నాగేశ్వరావు జర్నలిస్టుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. మరో సీనియర్ జర్నలిస్టు వాడపల్లి రమేష్ మాట్లాడుతూ, విలువలతో కూడిన జర్నలిజం కోసం ఆయన పాటుపడిన తీరు ఇపటికీ ప్రతి జర్నలిస్టుకు మార్గదర్శకమని ప్రశంసించారు. అన్వేషి ఎడిటర్ అన్నెబోయిన మట్టయ్య మాట్లాడుతూ, ఆయన ఆంధ్రజ్యోతి ఇన్చార్జిగా ఉన్నప్పుడు విశ్లేషణాత్మక కథనాలకు అందించిన సహకారం చిరస్మరణీయమని గుర్తుచేశారు. ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు అందజేసేందుకు ప్రయత్నాలు చేపట్టారని అన్నారు. పయిలం ఎడిటర్ పేర్ల వెంకటయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల అభివృద్ధి కోసం శ్రమించిన అద్దంకి నాగేశ్వరావు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి రిపోర్టర్ లక్ష్మణ్ సాగర్, నేటి తెలంగాణ ఇన్ఛార్జ్ అలుగుబెల్లి వెంకట్, ఉమామహేశ్వర్ రెడ్డి తదితర సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

రైతు భరోసాను వానాకాలం పంటతో కలిపి రూ.15,000/-లు రైతుల ఖాతాల్లో జమ చేయాలి

- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి

చౌటుప్పల్,జనవరి 7(నిజం చెపుతాం): రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా ఏటా ఎకరాకు రూ.15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చి నేడు రాష్ట్ర క్యాబినెట్ రూ.12,000/-లు చెల్లిస్తామని నిర్ణయించడం అన్యాయమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అనారు. సోమవారం రోజున చౌటుప్పల్ మండల పార్టీ జనరల్ బాడీ సమావేశం సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రైతాంగ ఆత్మహత్యలకు కనీస మద్దతు ధర లభించకపోవడం, అప్పుల బారిన పడడమే కారణమని స్వామినాథన్ కమిషన్ గుర్తించి రిపోర్టును ప్రభుత్వాల ముందుంచిందన్నారు. రైతాంగ ఆత్మహత్యలు అరికట్టడానికి గత ప్రభుత్వం రైతు బందును అమలు చేసిన విషయం మనకందరికీ తెలిసిందేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతాంగ ఓట్లు ఆకర్షించడానికి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు భరోసాకు ఏటా ఎకరాకు రూ.15,000/-లు చెల్లిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా వానాకాలం సీజన్ రైతు భరోసా ఎకరాకు రూ.7,500/-లు ఇవ్వక పోవడంతో ఇస్తారో లేదో అని రైతాంగంలో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలిపారు. రైతాంగం పంటలు సాగు చేయడానికి అప్పులు చేసి మరీ పెట్టుబడి పెట్టారని గుర్తు చేశారు. వానాకాలం సీజన్ అయిపోయి రాష్ట్రంలో యాసంగి పంటలు సాగవుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన హామీ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ద్వారా ఎంపిక చేసి,ప్రతి లబ్దిదారునికి వచ్చే విధంగా అమలు చేయాలన్నారు. రేషన్స్ కార్డులు, పింఛన్సు,ఇండ్ల స్థలాలు,పంటలకు బోనస్సు, భూమాతలో కాస్తూ కాలం పెట్టి భూ సమస్యలు పరిష్కరించాలన్నారు. జనవరి 20 తారీకులోపు ప్రజా సమస్యలన్నీ పరిష్కరించాలని లేనియెడల ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు పెద్ద ఎత్తున చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతులకు రైతు భరోసాను రూ.15,000/-లు కాదని రూ.12,000/-లు ప్రకటించడం అన్యాయమన్నారు. రాష్ట్ర క్యాబినెట్ పునరాలోచించి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ.15,000/-లు అందించాలన్నారు. వానాకాలంలో రైతు భరోసా డబ్బులు రైతాంగం ఖాతాల్లో జమ చేయాలన్నారు. ప్రభుత్వం తన ఆలోచన మార్చుకోకపోతే రైతాంగంలో వ్యతిరేకత పెరిగి జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ తడక మోహన్,మండల కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య, మండల కార్యవర్గ సభ్యులు చింతల సుదర్శన్,కొండ శ్రీశైలం,ఆదిమూలం నందీశ్వర్,

డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు బోదాసు నరేష్,జంగయ్య, మహేష్,దేవేందర్, వసంత,ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి...

- బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేత...

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 07(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఓబీసీ పట్టణ అధ్యక్షులు కట్కమోజు ఉషాకిరణ్ ఆధ్వర్యంలో బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని భువనగిరి ఎమ్మార్వోకు వినతి పత్రమును సమర్పించారు. ఈ సందర్భంగా భువనగిరి మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ,ఓబీసీ జిల్లా అధ్యక్షులు దుర్గా పతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీల్లో భాగంగా కామారెడ్డి బహిరంగ సభలో స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రతి సంవత్సరం బడ్జెట్లో 20వేల కోట్లు కేటాయిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి అధికారాములోకి వచ్చిన తరువాత ఇచ్చిన మాటను తుంగలో తొక్కిందని రేవంత్ సర్కారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు వెంటనే అమలుపరచుకుంటే బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి ఉద్యమం చేపట్టి బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం



చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పదరాజు ఉమా శంకర్ రావు,నీలం రమేష్, ఆకుతోట రాము,పట్టణ అధ్యక్షులు రత్నాపురం బలరామ్,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్,పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి,యాట వెంకటేష్,గౌటీ రాజేష్, కుల్లోజు సతీష్,పెంట బోయిన నాగరాజు, ఎదగని సంతోష్,వంతు సన్నీ,దాసరి స్వామి, ఉషా కిరణ్,కొలిచెలిమా మల్లికార్జున్,గీస కొండల్, ఎర్రబెల్లి నాగరాజు, తుమ్మల నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

ట్రినిటీ పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహన సదస్సు

చౌటుప్పల్,జనవరి 7(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతలో విద్యార్థినీ విద్యార్థులను భాగస్వాములను చేయాలని,వారి వలన సమాజంలో ప్రత్యేకంగా తల్లిదండ్రులు వారి చుట్టుప్రక్కల వారిని రోడ్డు భద్రతలో అవగాహన కల్పిస్తారన్న సదుద్దేశంతో 8,9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యాంప్రసాద్ పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే ద్విచక్ర వాహనాలను నడపాలని అన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ఇద్దరూ శిరస్త్రానము ధరించడం ఉత్తమమని,లేని ఎడల దేశంలో జరుగుతున్న వేలాది మరణాలకు చిరస్త్రానము లేకపోవడమే కారణమన్నారు. కారులో ప్రయాణిస్తున్నామని సీటు బెల్టు ప్రాముఖ్యత ఏమిటని అడిగిన విద్యార్థులకు వివరణ ఇస్తూ వేగాన్ని నియంత్రించడానికి అకస్మాత్తుగా బ్రేక్ వేయడం వలన సీటు బెల్టు ధరించకపోవడం వలన ముందుకు జరిగి వాహనంపై నియంత్రణ కోల్పోతామని,దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జరిగే ప్రమాదాల కంటే పాదచారుల నిర్లక్ష్యం వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని కావున పాదచారులందరూ వారికి నిర్దేశించిన మార్గంలోనే రోడ్డు దాటాలని ఈ

మాసోత్సవాలలో ప్రజలందరికీ రహదారుల నిబంధనలపై అవగాహన కల్పించడమే ఈ సదస్సు యొక్క ఉద్దేశం అని తెలిపారు. చౌటుప్పల ప్రథమ పౌరుడు వెన్ రెడ్డి రాజు సదస్సును ఉద్దేశించి త్రినిటీ విద్యాసంస్థలు 8,9వ తరగతి నుంచి రహదారుల నిబంధనలపై అవగాహన కల్పించడం సంతోషకరమని,ఈ విధంగా పట్టణంలోని అన్ని పాఠశాలలో నిర్వహిస్తే బాగుంటుందని,ఈ అవగాహన వలన ప్రజలందరూ ప్రమాదాలు జరగకుండా ఉంటారని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్ ట్రాఫిక్ ఎస్ఐలు కానిస్టేబుల్స్,త్రినిటీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల,మండల గాంధీ గ్లోబల్ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమం త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కె.వి.బి కృష్ణారావు అధ్యక్షతన జరిగింది.

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల శాఖ సర్వసభ్య సమావేశం

చౌటుప్పల్,జనవరి 7(నిజం చెపుతాం): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మండల శాఖ సర్వ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్యారాజు సభాధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. యానాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. గాంధీ పార్క్ లో ఈనెల 18న ఏర్పాటు చేయనున్న గాంధీజీ విగ్రహ ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీజి సూచించిన విజ్ఞానాన్ని ప్రజలందరికీ క్షేత్రస్థాయిలో అందేలా కృషి చేస్తామని తెలిపారు. సన్నాహాక సమావేశంలో బాల గాంధీ వేషధారణ,చరఖా ప్రదర్శన,500 గాంధీజీ విగ్రహాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు,వివిధ రకాల స్టాల్స్, మల్కం,యోగ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని,వీటిని ఏర్పాటు చేయడానికి అందరి అభిప్రాయాన్ని సేకరించి చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీబి కృష్ణారావు,మండల అధ్యక్ష,కార్యదర్శులు వెన్ రెడ్డి సంధ్యారాజు, డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత,ఉపాధ్యక్షులు బొబ్బిలి సంధ్య మురళి మరియు ప్రతినిధులు నీరజ,జయ, పద్మావతి,ఝాన్సీ రాణి,మమత,రజిత, ఐలమ్మ,రమాదేవి, అనూష,షామిని,సువర్ణ లక్ష్మి,కీర్తన, నవనీత,శారద, భవాని,మంజుల చందన,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి బాపూజీ నగర్ లో సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ

- లబ్ధిదారులకు ఆసరా

మిర్యాలగూడ జనవరి 7 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ పట్టణం ఉమ్మడి బాపూజీ నగర్ 7వ వార్డులో ఈరోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి, 21వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పాతూరు ప్రసాద్ చేతుల మీదుగా లబ్ధిదారులైన కందుకూరి వెంకటేశ్వర్లు, ఈశ్వరమ్మ దంపతులకు వరుసగా రూ. 26,000/- మరియు రూ. 34,000/- విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకులు పాతూరి శరత్, పిన్నపురెడ్డి రామిరెడ్డి, మన్యం శ్రీనివాసరావు, ఎర్ర కృష్ణ, వెలిశెట్టి సుబ్బారావు, సరికొండ రామలింగరాజు, కాంగ్రెస్ నాయకులు బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

బీజేపీ ఆఫీస్ పై దాడిని ఖండించిన: నీరటి చంద్రమోహన్

రాజపేట,జనవరి7(నిజంచెపుతాం) నాంపల్లిలోని బీజేపీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరటి చంద్రమోహన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.బీజేపీ నాయకుల పై దాడి చేసిన కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకుల్లారా మీ పార్టీ అధిష్టానం నేర్పిన సద్గుణాలు ఇవ్వేనా అని మండిపడ్డారు. ఇందిరమ్మ పాలన అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ స్పందించలి,లేకుంటే బీజేపీ ఆధ్వర్యంలోరాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు.

మిర్యాలగూడ లో భారీ చోరీ

- 15 తులాల బంగారం, వెండి, నగదు దొంగిలింపు

మిర్యాలగూడ జనవరి 7 (నిజం చెపుతాం న్యూస్)మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ చోరీ జరిగింది. జనవరి 5, 2025 ఉదయం 10.30 గంటలకు పిర్యాదుదారుడు పందిరి వేణు, మిర్యాలగూడ కృష్ణమానస కాలనీలో తన నివాసానికి తాళం వేసి కుటుంబంతో కలిసి తిరుపతికి వెళ్లాడు. జనవరి 7, 2025 తెల్లవారుజామున తిరిగి వచ్చి చూడగా ఇంటి ప్రధాన తలుపు గొలుసు తెరిచి ఉండగా, పడకగది తలుపు పగలగొట్టి అల్మారాను విప్పి అందులోని దాదాపు 15 తులాల బంగారం, కొన్ని వెండి, నగదు దొంగిలించారని ఫిర్యాదు చేశారు.పిర్యాదు స్వీకరించిన వెంటనే క్రైం నెంబరు 16/2025 కింద 331(4), 305 బిఎన్ఎస్ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేయబడింది. క్లూస్ టీమ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించింది. దొంగిలించిన వస్తువుల రికవరీకి పోలీసుల ప్రత్యేక బృందాలు ప్రయత్నాలు చేపట్టాయి.

జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

- వేన్ రెడ్డి రాజు

చౌటుప్పల్,జనవరి 7(నిజం చెపుతాం): చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని లక్కారం వివిఆర్ గార్డెన్ లో ట్రినిటీ స్కూల్ యాజమాన్యంవిద్యార్థులకు జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ నియమ నిబంధనల గురించి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులందరూ తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ భద్రత నియమాలు పాటిస్తే,బాధ్యతగా వ్యవహరిస్తే జీవితం సంతోషంగా కొనసాగుతుంది అని అన్నారు.ఓవర్ స్పీడ్ వెళ్లకుండా ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా తమ వేగాన్ని కంట్రోల్ చేస్తూ జీవనం సాగిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యాంప్రసాద్, టౌన్ సిఐ మన్మథ కుమార్,గాంధీకి గ్లోబల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య,స్థానిక కౌన్సిలర్ కాసర్ల మంజుల,ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కృష్ణారావు,ఉజ్జిని మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా, ఉద్రిక్తల నడుమ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీతో హమాలీల సమ్మె విరమణ...

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 07(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు పెంచిన కూలి రెట్ల జి.ఓ ను విడుదల చేయాలని ఈ నెల జనవరి 1 నుండి నేటి వరకు 7 రోజులగా చేసిన నిరవధిక సమ్మె సివిల్ సప్లయి మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి హామీతో సమ్మె విరమణ చేస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ తెలిపారు.మంగళవారం రోజున కూలి రేట్ల జీ.ఓను విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా (ఏ.ఐ.టి.యు) ఆధ్వర్యంలో గత వారం రోజులుగా చేస్తున్న సమ్మె నేడు 7వ రోజు ఉద్రిక్తలకు దారితీసింది. సమ్మెలో భాగంగా మంగళవారం రోజు ఉదయం భువనగిరి ఎం.ఎల్.ఎస్ గోడౌన్ వద్ద బీహార్ ప్రైవేట్ హమాలీల ద్వారా స్టేజ్ 1 లారీ లోని పిడిఎస్ బియ్యాన్ని రేషన్ షాపులకు పంపించాలని సివిల్ సప్లయి అధికారులు టౌన్ పోలీస్ అధికారుల సహకారంతో ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.ఇమ్రాన్ హమాలీ కార్మికులతో లారీ గోడౌన్ బయటకు పోకుండా లారీకి ఎదురుగా కూర్చొని అడ్డుకోవడం జరిగింది.ఈ సందర్భంలో తోపులాట మరియు తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మంగళవారం రోజు మధ్యాహ్నం జలసౌధ ఇరిగేషన్ శాఖ రాష్ట్ర కార్యాలయంలో పౌరసరఫరాల శాఖామాత్యులు ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, హమాలీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమయ్య తదితరులతో కూడిన ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో అక్టోబర్ 4న జరిగిన వేతన ఒప్పందం ప్రకారం హమాలీ రేట్లను వెంటనే పెంచి అమలు చేయాలని చాడ వెంకట్ రెడ్డి మంత్రికి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ 2 రోజుల్లో జి.ఓ.ను విడుదల చేస్తామని, మరియు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అప్రూవల్ అయిందని,దానికి అనుగుణంగా సమ్మెను విరమించాలని కోరినారు. అక్టోబర్ 4న జరిగిన ఒప్పందంలో భాగంగా పెరిగిన హమాలీ రేట్ల బకాయిలను చెల్లించాలని కోరగా చెల్లిస్తామని అదే విధంగా స్వీపర్లకు,హమాలీలకు యూనిఫాం కుట్టుకూలితో సహా చెల్లిస్తామని, బోనస్‌ను రూ.7500లు చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నామని, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటు బాక్సు రూ.900లకు పెంచిన అగ్రిమెంట్ ప్రకారం ఇస్తామని హమాలీలు ఆందోళన చెందొద్దని తెలంగాణ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి విజ్ఞప్తి మేరకు రాష్ట్ర,జిల్లాల నాయకులతో సంప్రదించి మెజార్టీ నిర్ణయం ప్రకారం సమ్మెను విరమించినట్లు ఇమ్రాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సివిల్ సప్లయి హమాలి యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వయ్య,పిన్నం జగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ,బొజ్జ గణేష్,చంద్రయ్య, పాండరి,కిష్టయ్య, పరశురాములు,రాజు, స్వామి,నర్సింహా,నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ,శారద,శోభ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది..

- మున్సిపల్ చైర్మన్వెన్ రెడ్డి రాజులి

చౌటుప్పల్,జనవరి 7(నిజం చెపుతాం): ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు ఎంతో దోహదం చేస్తారని,ఎంత గొప్ప నాయకుడైనా ఒక ఉపాధ్యాయునికి శిష్యుడేనని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌటుప్పల్ నందు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ గా పనిచేయుచున్న కే.గీతాంజలి పదవీ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం వారికి ఆత్మీయ సన్మాన సభ పాఠశాల ఆవరణలో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు గీతాంజలి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల విద్యాధికారి గురువా రావు మాట్లాడుతూ గీతాంజలి ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా చౌటుప్పల్ పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల భాషలో చక్కటి తర్ఫీదు ఇచ్చారని కొనియాడారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శివకుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా 41 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న గీతాంజలి వృత్తి నిబద్ధతతో ఎంతోమంది విద్యార్థులకు సేవలందించారని అభినందించారు. ఈ పదవీ విరమణ అభినంద సభలో పిఆర్టియు ఉపాధ్యాయ సంఘానికి సంబంధించిన పలువురు నాయకులు పాల్గొని గీతాంజలి సేవలను ప్రశంసించారు.సంఘ నాయకులు జి.భాస్కర్,బిక్కు నాయక్,ఎం.యాదయ్య, కోమటిరెడ్డి మాధవ రెడ్డి,శెట్టి శ్రీనివాస్,శ్రీపతి నరసయ్య,కోమటిరెడ్డి నరసింహారెడ్డి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గిరిధర్ బాబు,నరసయ్య, పాల్గొన్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పాలకుర్ల సత్యమ్మ అభినందించారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు వి.కిషోర్,కానుగుల వెంకటయ్య,టి. బిక్షపతి,పి.ప్రసాద్ రావు,కైలాసం పాల్గొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో టియుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న వీరితోపాటు గీతాంజలి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ఆమెతో కలిసి పనిచేసిన సహోపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొని ఆమెను సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన చౌటుప్పల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం రాంబాబు,శ్రవణ్ కుమార్,మహేందర్ రెడ్డి,నాగమణి,మాధవి రెడ్డి,అరుణ,హేమలత, భాగ్యశ్రీ,కే.వాణి, వీ.సలోమి,వి.అరుణ కుమారి,నవమి నీరద,జనార్దన్ రెడ్డి, నరసయ్య, సత్యనారాయణ, వెంకటయ్య,జి.నరేష్,నాగలక్ష్మి,పద్మజ యెన్.శోభ,సవిత తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంపివి వైరస్ పై అవగాహన కార్యక్రమం...

- బిఎల్ ఆర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో సమావేశం

మిర్యాలగూడ, జనవరి 7(నిజం చెపుతాం న్యూస్)ప్రపంచాన్ని కలవరపెడుతున్న హెచ్ ఎం పి వి వైరస్ మన దేశంలోకి ప్రవేశించిందని తెలిసిన వెంటనే మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏ ఆర్ సి గార్డెన్స్‌లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పాల్గొన్నారు. ఐ ఎం ఎ మిర్యాలగూడ సభ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, వైద్యులు, అధికారులు సమావేశంలో భాగస్వాములయ్యారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, గతంలో కరోనా వైరస్ తీవ్రంగా ప్రభావం చూపినప్పటి పరిస్థితులు మరవకముందే హెచ్ ఎం పి వి వైరస్ కూడా వ్యాప్తి చెందుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఎక్కువగా చిన్న పిల్లలు, వృద్ధులను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున ముందుగానే చర్యలు తీసుకోవడం అనివార్యం అన్నారు.“ప్రాథమికంగా ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను నిరంతరం గమనించే బాధ్యత వహిస్తారు కాబట్టి, ముందుగా వారికి అవగాహన కల్పించాం” అని ఆయన తెలిపారు. అలాగే పాఠశాలలు, హాస్టల్స్ వంటి ప్రదేశాలు వైరస్ వ్యాప్తికి అధిక అవకాశాలు ఉన్నందున సదస్సు ముఖ్యంగా ఉపాధ్యాయులతో నిర్వహించామని చెప్పారు.ప్రజల్లో అపోహలను తొలగిస్తూ, సరైన జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లల్లో అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే వారికి చికిత్స అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. “వ్యాధిని నయం చేయడం కంటే నివారణ మెరుగైనది కాబట్టి ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటించాలని” ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఎల్ ఆర్ బ్రదర్స్, ఎం ఇ ఓలు, ప్రభుత్వ వైద్యులు, ఐ ఎం ఎ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమి అప్పగింత...

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో అందజేత:

- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి:

రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 7, (నిజం చెపుతాం)జిల్లాలో ఆక్రమణకు గురైన మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని తంగళ్లపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన సున్చుల కుమారస్వామి తిరిగి ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ప్రభుత్వ భూమి అప్పగింత పై ఎస్పీ అఖిల్ మహజన్ తో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన సంచుల కుమారస్వామి గ్రామ సర్వే నెంబర్ 464లో గల 3 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించ డానికి నిర్ణయించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే సదురు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ తెలిపారు. 2018 నుంచి 2023 వరకు ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉంటూ రైతు బంధు, పీఎం కిసాన్ మొదలైన ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందినందుకు ఆ సొమ్ము రికవరి కోసం డిమాండ్ నోటీసు జారీ చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటిదాకా దాదాపు 250 ఎకరాలు ప్రభుత్వ భూమి స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ప్రభుత్వ భూముల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ...

తంగళ్లపల్లి,జనవరి 7, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రాజా ప్రపుల్ల రెడ్డి పంక్షన్ హాల్లో నిర్వహించిన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిదులు, అధికారులు, నాయకులు నిరుపేదల ఆడబిడ్డల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి, షాది ముబారక్ కొండంత అండగా నిలిచిందని పేర్కొన్న ప్రజా ప్రతినిదులు, సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన కొన సాగుతుందని తేలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు. ఈ కార్యక్రమంలో భాగంగా సెస్ ఛైర్మన్ రామారావు, ఏఎంసి ఛైర్మన్ స్వరూప, వైస్ చైర్మన్ నర్సింగం గౌడ్, తహసీల్దార్ జయంతి, డైరెక్టర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జెటోనీ, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్. డైరీ ఆవిష్కరణ

ఇల్లంతకుంట జనవరి 7(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాచారంలో డిటిఎఫ్ 2025 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ డైరీ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాణి,డిటిఎఫ్ మండల అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతన పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలని గత సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న జిపిఎఫ్.మెడికల్ బిల్లులను వెంటనే విడుదల చేయాలనిఅన్నారు. అదేవిధంగా మండల అధ్యక్షులు తూముకుంట నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను.శ్రీనివాస్. ఆనంద్ కుమార్ దావీద్, సురేష్. సంజీవ్,శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు

వేడుకలు ఏవైనా వేదిక అంబేద్కర్ దే..

తంగళ్లపల్లి, జనవరి 7,(నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ మెంబర్ ఆధ్వర్యంలో పెళ్లి రోజు వేడుక సందర్భంగా అంబేద్కర్ ని స్మరించుకుంటూ తంగళ్ళపల్లి మండలంలోని బద్దెనపల్లి గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు శ్రీరాముల రమేష్ చంద్ర మాట్లాడుతూ, ఈ స్వతంత్ర భారతావనిలో ప్రతి పౌరుని జీవితంలో జరిగే పుట్టిన రోజు పెళ్లిరోజు ఏ ఇతర వేడుకలు అయినా స్వేచ్ఛగా జరుపుకుంటున్నాము మనమందరమంటే ఆ మహనీయులు బాబా సాహెబ్ అంబేద్కర్ గారి త్యాగ ఫలితం అని తెలుసుకోవాలని, అంబేద్కర్ భారత రాజ్యాంగం రూపకర్త ప్రపంచ మేధావి సమసమాజ స్థాపన కై తపించి తన చివరి క్షణం వరకు దేశంలోని ప్రజలు, ప్రాణ కోటి కోసం తన అహర్నిశలు కష్టపడి ప్రజలందరికీ స్వేచ్ఛాయుత పరమైనటు వంటి భారత రాజ్యాంగం రచించడం జరిగిందని, నేడు మనమందరం ఈ స్వేచ్ఛ జీవితం గడుపుతున్నాం అంటే కారణం ఆ మహానుభావుడు మనందరికీ హక్కులు కల్పించిన కారణంగానే అని చెప్పాల్సిందే నని ప్రపంచ దేశాలు బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావుని కీర్తిస్తుంటే కానీ మన దేశంలో కొందరు విద్వేష నీ వెళ్లగకుతూ అంబేద్కర్ గారి హేళన చేస్తూ మాట్లాడడం జరుగుతుంది అందుకు గానూ ఈరోజు నా వివాహ దినోత్సవ సందర్భంగా తనని స్మరించుకుంటూ గౌరవించుకోవాలి అని పూలమాల వేసి అందరం కార్యక్రమం చేయడం జరిగిందని, అన్నారు. ఈ కార్యక్రమంతో అంబేద్కర్ గారి పై విద్వేషం చిమ్మె వారికి ఒక చెంప పెట్టు అని తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో అంబేద్కర్ గారి ఆశయ సాధనలో తప్పకుండా నడుస్తామని ,భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే ఏ పనిని అయినా ఎదుర్కోవ డానికి సిద్ధంగా ఉన్నామని పత్రిక ముఖంగా తెలియ జేయడం జరుగుతోందని తేలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, కూడి క్యాల కనకయ్య, కోడం వేణుగోపాల్, కూచన శంకర్, జిల్లా సదానందం, రాపెల్లి సచిన్, అరగొండ వేణు, కారంపూరి ప్రశాంత్, వేముల పవన్, కళ్యాణ్ ఇప్పకాయల, సాయికిరణ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

డిటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణడి.టి.ఎఫ్.మండల అధ్యక్షులు

చెన్నారావు పేట్ రిపోర్టర్ డిసెంబర్ 7(నిజం చెపుతాము చెన్నారావుపేట మండలం లోని మండలవిద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎం.ఈ.ఓ. బైరి సరళ సమక్షంలో మండల డిటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం 2025 క్యాలెండర్ ను డిటీఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య ఆవిష్కరించారు. అలాగే ఈరోజు మండల తహశీల్దార్ కార్యాలయంలో కూడా మండల డిటీఎఫ్ క్యాలెండర్ ను తహశీల్దార్ పణికుమార్ సమక్షంలో 2025 క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిటీఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య మాట్లాడుతూ పాఠశాలల బలోపేతం కొరకు అందరూ ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అలాగే సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిషరించుటకు మా రాష్ట్ర సంఘం కృషి చేస్తుంది అని తెలిపారు. సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగుల కు ఉద్యోగ భద్రతా కల్పించి విద్యాశాఖలో విలీనం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలవిద్యాశాఖాధికారి బైరి సరళ,తహసీల్దార్ పణికుమార్,చెన్నారావుపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనుపాటి పాపమ్మ మరియు డిటీఎఫ్ మండల శాఖ సభ్యులు కప్పల కొమురయ్య, పడిదం కట్టస్వామి,ఉమా శంకర్,యాకయ్య స్వామి,వెంకటేశ్వర్లు,వీరన్న,మంజులరాణీ,తారసింగ్,మరియు ఎం.ఆర్.సి.సిబ్బంది ,సీఆర్పీ లు తదితరులు పాల్గొన్నారు.

యంజేపీ స్కూల్ లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ...

భూపాలపల్లి, మొగుళ్లపల్లి (నిజం చెపుతాం) జనవరి 7: మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే పాఠశాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారి ఎదుర్కొంటున్న సమస్యలను విని, వాటిని త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా నీటి సమస్య ఉందని విద్యార్థులు తెలుపగా, మిషన్ భగీరథ డీఈఈ సంధ్యకు ఎమ్మెల్యే ఫోన్ చేసి మిషన్ భగీరథ నీటిని రెగ్యులర్గా ఇచ్చేలా చూడాలని కోరారు. అనంతరం ఈడబ్ల్యూఐడీసీ ఏఈ జీవన్ కు ఎమ్మెల్యే ఫోన్ చేసి స్కూల్లో స్టూడెంట్స్ ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన ఎస్టిమేట్స్ లను ఈరోజే వేసి తీసుకురావాలని ఆదేశించారు.

ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగం చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలి

- నిరుద్యోగులు కష్టంతోనే పైకి ఎదగాలి.
- రాష్ట్రంలోనే మొదటిసారి జిల్లాలో మెగా జాబ్ మేళా...
- రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క

ఏటూరునాగారం(చల్వాయి) జనవరి 07 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ప్రైవేటు రంగంలో ఉద్యోగ కల్పన కొనసాగిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని, అనేక కష్టాలు పడుతూనే పైకి ఎదగాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.మంగళవారం గోవిందరావుపేట మండలం చల్వయి గ్రామంలోని పిఎస్ఆర్ గార్డెన్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఈజీ ఎంఎం సంస్థల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సి జి ఎం ఎం స్పెషల్ కమిషనర్ సీఈవో బి. షఫీ ఉల్లా, కలెక్టర్ దివాకర టి. ఎస్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్ర, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పలు కంపెనీల సహకారంతో రాష్ట్రంలోనే మొట్ట మొదటి సారిగా మన జిల్లాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరంగా ఉందని, ఇదే తరహాలో గత సంవత్సరం జూలై నెలలో జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఉపాధి జీవన ఉపాధి కోసం ప్రైవేటు ప్రభుత్వ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు నిరుద్యోగులు కష్టపడి సాధించాలని, జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే జిల్లా నుండి 250 మంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని అన్నారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు చేయడం అవమానంగా భావించవద్దని, ఆయా కంపెనీలలో కష్టపడుతూ ఉన్నత స్థాయికి ఎరిగి మరో నలుగురికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. కొంతమంది నిరుద్యోగులు ఉద్యోగ వేటలోనే ఉంటూ వ్యవసాయం వ్యాపార రంగాలపై దృష్టి సారిస్తున్నారని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయల రుణాలను మంజూరు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన వారు నేడు అదే కంపెనీలకు సీఈఓ గా కొనసాగుతున్నారని, వేతనాలు తక్కువ ఇస్తున్నారని నిరాశ చెందకుండా ముందుకు సాగాలని సూచించారు. తాను చిన్నతనం నుండే అనేక కష్టాలు ఇబ్బందులు పడి నేడు ఈ స్థాయికి ఎదిగానని తనను ఆదర్శంగా తీసుకొని నిరుద్యోగులుముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 800 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేడు 12 వేల 200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఉద్యోగ అవకాశాలు రాని పక్షంలో నిరుద్యోగులు నిరాశ చెందకుండా పుస్తక పట్టణ చేస్తూ వివిధ అంశాలపై అవగాహన కల్పించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. రానున్న రోజులలో ఇదే తరహాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం వివిధ కంపెనీలలో సెలెక్ట్ అయిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ పాత్రలను మంత్రి అందచేశారు.ఈ కార్యక్రమంలో పలు కంపెనీలకు చెందిన సీఈఓ లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, ఎల్ డి ఎం జయప్రకాష్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామము లోని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి...

- బిల్లులను సకాలంలో చెల్లించాలి.
- గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. దాన కిషోర్.

ఏటూరునాగారం(ములుగు) జనవరి07 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామము లోని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పూర్తయిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. దాన కిషోర్ అన్నారు. మంగళవారం రాజ్ భవన్ నుండి గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల కు సంబంధించిన జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం. దాన కిషోర్ మాట్లాడుతూ గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ దివాకర్ టి.ఎస్. జిల్లాలోనీ తాడ్వాయి మండలము కొండపర్తి లో చేపట్టిన అభివృద్ధి పనుల పై మాట్లాడుతూ ఉన్నత శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన అందించడం జరుగుతుందని, పలు కంపెనీలు చెందిన సిబ్బంది నాణ్యమైన విద్య అందించడానికి సహకరిస్తున్నారని తెలిపారు. మారుమూల గ్రామమైన కొండపర్తి గ్రామంలో పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నాయని ఈ నెల 28వ తేదీలోగా సివిల్ పనులు పూర్తి చేసి సంబంధిత కాంట్రాక్టర్ భవనాన్ని అప్పగించనున్నారని, అదే గ్రామంలో రెడ్ కో స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎల్ఈడి బల్బులను అమర్చడం జరిగిందని వివరించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు సకాలంలో స్కూల్ యూనిఫామ్స్ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో చేపట్టిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వివిధ శాఖల అధికారుల సమన్వయంతో సకాలంలో పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ సమావేశం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మినీ మేడారం జాతర పనులను సకాలంలో పూర్తి చేయాలి

- అన్ని పనులు నాణ్యతతో శశ్వతంగా నిలిచే విధంగా ఉండాలి.
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు- మంత్రి సీతక్క

ఏటూరునాగారం (మేడారం) జనవరి07 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 12 నుండి 15వ తేదీ వరకు జరగనున్న మినీ మేడారం జాతరకు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రతి పని నాణ్యతతో చేపట్టి శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మహా జాతర సందర్భంగా జరిగిన చిన్న చిన్న సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. రానున్న మినీ మేడారం జాతరను పురస్కరించుకొని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మంగళవారం సాయంకాలం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పీ శభరీష్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ లతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖల ద్వారా చేపట్టనున్న పనుల అంచనా వివరాలను మంత్రికి సమర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మినీ మేడం జాతరను పురస్కరించుకొని గత పక్షం రోజులుగా భక్తులు రాక పెరిగిపోయిందని, ఫిబ్రవరి మొదటి వారం నుండే భక్తుల తాకిడి అధికం కానున్న సందర్భంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మేడారం జాతరకు వచ్చి అన్ని లింక్ రోడ్లను జనవరి 31 లోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అమ్మవార్ల ను భక్తులు దర్శించుకునే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. జాతర సందర్భంగా పారిశుద్ధ్య లోపం జరగకుండా ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేయాలని డిపిఓను ఆదేశించారు. ఐదు రోజులపాటు నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంతోపాటు, పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జంపన్న వాగు వద్ద మహిళా భక్తులు పుణ్య స్నానాలు ఆచరించిన అనంతరం బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక షెడ్యూల్ ఏర్పాటు చేయాలని, భక్తులకు అవసరమే పనులను త్వరగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు. జిల్లా అధికారులు సమర్పించిన అంచనాల వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి అవసరం కానున్న నిధులను మంజూరు చేయిస్తానని, జాతర విషయంలో జిల్లా యంతరంగంతో పాటు ఐటిడిఏ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశం లో ఎండోమెంట్ ఈ ఓ రాజేందర్, ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఐటిడిఎ అధికారులుతదితరులు పాల్గొన్నారు

భూక్య జంపన్న ఆధ్వర్యంలో 9 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి శిబిరాలు

ఏటూరునాగారం (ములుగు) జనవరి07 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: భూక్య జంపన్న మాట్లాడుతూ 9 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఇప్పటివరకు 6000 పైచిలుకు నిరుపేద ప్రజలు బీపీ షుగర్ వివిధ పరీక్షలు చేయించుకున్నారు అందులో భాగంగా 900 పైచిలుకు నిరుపేద కుటుంబాల ప్రజలకు ఒక రూపాయి ఖర్చు లేకుండా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది. అదేవిధంగా జంపన్న మాట్లాడుతూ ఇదే కంటి ఆపరేషన్ వివిధ హాస్పిటల్ లో నిరుపేద కుటుంబాలు చేయించుకుంటే ఒక్కొక్కరికి 30 వేల నుండి 40 వేల రూపాయలు వరకు ఖర్చు వస్తుంది. అలాంటిది ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఉచిత భోజనసదుపాయంతో పాటు నిరుపేద కుటుంబాలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయించడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఇందులో భాగంగా తొమ్మిదో విడతలో 36 మంది నిరుపేద కుటుంబాలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయించి వారితో బస్సు ప్రయాణం చేసి వారి యోగక్షేమాలు తెలుసుకొని పాటించాల్సిన జాగ్రత్తలు చెప్పి ఈరోజు ములుగు చేర్చడం జరిగింది.అదేవిధంగా పెద్దలు వృద్ధులు ఆపరేషన్ చేయించుకున్న వారు మాట్లాడుతూ ఇన్ని రోజులు కంటి సమస్యతో బాధపడుతున్న మాకు పెద్దకొడుకుల తోడుండి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆపరేషన్ చేయించిన భూక్య జంపన్నకు కృతజ్ఞతలు తెలుపుతూ నిండు నూరేళ్లు సంతోషంగా ఆర్థికంగా రాజకీయంగా ఎంతో ఉన్నత స్థాయికి ఎదగాలని నిండు మనసుతో ఆశీర్వదించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి, మొగుళ్లపల్లి (నిజం చెపుతాం) జనవరి 7: అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ ఏకైక లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం నాడు భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 36 మంది కళ్యాణలక్ష్మీ మరియు షాదీముబారక్ లబ్దిదారులకు రూ.36,04,176 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో అర్హులైన వారికి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేక, ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నా రాష్ట్రాన్ని పాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు రోజుకు 18 గంటల కష్టపడుతున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను స్థానిక సమస్యలను పరిష్కరించాలి...

- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు మహాధర్నా.
- సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి07,(నిజం న్యూస్)సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను స్థానిక సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ఆఫీస్ ముందుమహా ధర్నా చేయడం జరిగింది. మున్సిపల్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ. గత నెల డిసెంబర్ 8వ తారీకు నుండి 20వ తారీకు వరకు 12 రోజులపాటు 36 వార్డులలో 36 దళాలు వేసుకొని ఇంటింటికి సిపిఎం. సమస్యల అధ్యయనం చేయడం జరిగింది. ప్రజల స్పందన బాగా ఉందని ఇచ్చిన హామీలు ఏది కూడా పూర్తిగా అమలు కావడం లేదని స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మున్సిపాలిటీ అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నటువంటి సమస్యలు. మహబూబాబాద్ పట్టణంలో చిరు వ్యాపారులు పేదలు రోడ్ల పక్కన నేల మీద పండ్లు కూరగాయలు లాంటి చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకొని జీవిస్తున్నారు. వీరికి తొర్రూరు బస్టాండ్ స్థలము ఓసి క్లబ్ స్థలాన్ని కేటాయించి స్ట్రీట్ వెండర్ జోన్స్ గా అభివృద్ధి పరచాలి. పట్టణంలో పేదలు గత అనేక సంవత్సరాల నుంచి ఇల్లు కట్టుకొని నివసిస్తున్న ప్రతి ఇంటికి పట్టాలు. ఇంటి నెంబర్లు .రోడ్లు సైడ్ కాలువలు ఏర్పాటు చేయాలి. మహబూబాబాద్ మున్సిపాలిటీలో కలిసిన విలిన గ్రామాలకు ప్రత్యేక నిధులను కేటాయించి అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలి. మహబూబాబాద్ పట్టణం నుండి అంబేద్కర్ కాలనీ వరకు ఏటిగడ్డ నుండి గాంధీ పురం వరకు ఫాతిమా స్కూల్ నుండి శనిగపురం వరకు డివైడర్స్ వేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి పట్టణ సుందరీకరణ జరగాలి. దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డులు. మహిళలకు 2500 రూపాయలు. వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్స్ డబుల్ పెంచి ఇవ్వాలి. మహబూబాబాద్ మున్సిపాలిటీ అయినందున జాతీయ ఉపాధి హామీ పథకం తీసివేశారు. కాబట్టి ఉపాధి హామీ పథకం లాంటి ప్రత్యేక పథకాన్ని తీసుకురావాలి. కొత్తగా నిర్మాణం చేసిన కూరగాయల మార్కెట్ మటన్ మార్కెట్ ను వెంటనే ప్రారంభం చేయాలి. అదేవిధంగా గాంధీ పార్కును మళ్లీ యధావిధిగా పునరుద్ధరించాలి. రైల్వే గేట్ పరిసర ప్రాంతాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. అదేవిధంగా రైల్వే బ్రిడ్జి శిథిలావస్థలో ఉంది కాబట్టి ఆ స్థలంలో కొత్త బ్రిడ్జిని నిర్మించాలి. పట్టణంలో మిషన్ భగీరథ పైప్లైన్ వేయనిచోట వెంటనే కొత్త పైపులైన్ వేయాలని డిమాండ్ చేశారు. లేనివిడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య. జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్. వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు. పట్టణ కమిటీ సభ్యులు దేవత్ హేమా నాయక్. చీపిరి యాకయ్య. కుమ్మరి కుంట్ల నాగన్న. చాగంటి భాగ్యమ్మ. బానోతు వెంకన్న. నక్క సైదులు. ఏరియా కమిటీ సభ్యులు యమగాని వెంకన్న. ఎండి రజాక్ తోట శ్రీనివాస్. ఎస్ కే తజ్జు. బేతమల్ల విజయ .మందుల మహేందర్. తదితరులు పాల్గొన్నారు.

ఏబివీపీ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడోత్సవాలు

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జిఎస్ఆర్

భూపాలపల్లి, చిట్యాల (నిజం చెపుతాం) జనవరి 7: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చిట్యాల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు, నాలుగు మండలాల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో వందండాలని, క్రమశిక్షణతో చదువుకుంటూ క్రీడల్లో పాల్గొనాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి దోహదం చేస్తాయని, ఉద్యోగాల్లో క్రీడలు కూడా భాగమే అని చదువు ద్వారా ఆటల ద్వారా కన్న తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీ షర్ట్ స్పాన్సర్ ముగిరాల మధువంషి కృష్ణ, స్వాగత్ సొంత, అధ్యక్షుడు గంగాధరి రాజు, ఏబీవీపీ విభాగ సంఘటన మంత్రి కుంట హర్షవర్ధన్, చిట్యాల సిఐ డి మల్లేష్ యాదవ్, జిల్లా యువజన శాఖ క్రీడా అధికారి చిర్రా రఘుగౌడ్, మండల వైద్యాధికారి మౌనిక, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ శ్రీరామ్ రఘుపతి ఫిజికల్ డైరెక్టర్లు , ఏబీవీపీ కార్యకర్తలు , వెయ్యి మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

కన్నుల పండుగలా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

- అయ్యప్ప శరణు ఘోషతో మారు మ్రోగిన ప్రాంగణం.
- విద్యుత్ కాంతులతో మెరిసిన ఆలయం.

మహాదేవపూర్ (భూపాలపల్లి) జనవరి 07(నిజం చెపుతాం)మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో, శ్రీ శివకేశవ ఆలయంలో, శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం కన్నుల పండుగ లా సాగింది. అర్చకులు నాగరాజు శర్మ, వంగళ సత్యనారాయణ చారి ఆధ్వర్యంలో, సోమవారం సాయంత్రం అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణం అయ్యప్ప శరణు ఘోషతో, విద్యుత్ కాంతుల నడుమ మారుమ్రోగింది. ప్రత్యేక అలంకరణతో పడిపూజ ప్రాంగణం భక్తులను ఆకట్టుకుంది. అష్టాదశ కళాశాలతో అయ్యప్ప స్వామికి పంచామృతాభిషేకం చేసి, అయ్యప్ప మహా పడిపూజను నిర్వహించారు. కార్యక్రమంలో ఏర్పాటుచేసిన ఆర్కెస్ట్రా, స్వామి వారి పాటలతో పడిపూజ ప్రాంగణం అంతా మరోసారి మారు మ్రోగింది. 18 మెట్లు, పూలతో ప్రత్యేకంగా అలంకరించి, గణపతి, అయ్యప్ప, కుమారస్వామి విగ్రహాలను ప్రతిష్టించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి అభిషేకం చేసి, హారతి ఇచ్చిన తరువాత ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

టిపిటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

గూడూరు ప్రతినిధి జనవరి 07 నిజం చెబుతాం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గూడూరు మండల శాఖ ఆధ్వర్యంలో, మండల విద్యాశాఖ అధికారి జే.రవికుమార్ గారి చేతుల మీదుగా టి పి టి ఫ్ నూతన క్యాలెండర్ ను జడ్ పి ఎచ్ ఏస్ అయోధ్య పురం పాఠశాల నందు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు ఈక ఆదినారాయణ మాట్లాడుతూ టీ పీ టీ ఎఫ్ విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారాలకై పోరాటాలు చేస్తుందన్నారు.317జి ఓ వలన నష్టపోయిన స్థానికులు, మెడికల్ మరియు స్పౌజు కేటగిరి ఉద్యోగులకు వెంటనే బదిలీలను కల్పించి ఆ కుటుంబాలకు న్యాయం చేయాలన్నారు, అదేవిధంగా ఇంటింటి సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు నేటి వరకు కూడా రెమ్యూనరేషన్ చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గండి ఉదయ్ కిరణ్, ఊకె శ్రీనివాస్,మేడ జగ్గయ్య,వెంకన్న,మహేందర్,రాణి తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడిగా కంబాలపల్లి సత్యనారాయణ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 7,(నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడిగా కంబాలపల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు, సభ్యుల మధ్య ఈ ఎన్నిక జరిగింది,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడం జరుగుతుందని, సాంస్కృతిక సారథి కళాకారుల సంక్షేమం కోసం పనిచేయడం జరుగుతుందని, నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తామని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికిఈ సందర్భంగా కంబాలపల్లి సత్యనారాయణ, కృతజ్ఞతలు తెలిపారు,ఎన్నిక అనంతరం సత్యనారాయణను, డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్, సాంస్కృతిక సారథి సభ్యులు శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు కొమురే వెంకన్న, గద్దె రాంనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్, మునికుంట్ల ఐలేష్, బండ వెంకన్న, జిన్నా, ఉప్పరి సురేష్, బక్కి యాది, దేశెట్టి ప్రవీణ్, కందుకూరి అనిల్, దర్శనం యుగంధర్, ఆరేపల్లి నరేష్, పాష, సట్ల అంజలి, డాంగి రోజా, వజ్జ రాజ్యలక్ష్మి, పోతు అశ్విని, చెడుపాక కవిత, ఈసం సింధుజా, కోదుమూరి కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

- స్పందించిన ఎంఈఓ అనితాదేవి
- యుఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం

నాయకులు యశ్వంత్ సందీప్ కుమార్ సన్నీ అనీలు కిరణ్ మోహన్ అఖిలేష్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 07 నిజం న్యూస్ మరిపెడ మండల వ్యాప్తంగా యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సర్వే నిర్వహించడం జరిగిందని యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ అన్నారు సర్వే నిర్వహించిన అనంతరం మండల వ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ప్రతిరోజు ఉదయం గంటన్నర పాటు లేటుగా ఉపాధ్యాయులు పాఠశాలకు వస్తున్నారు సాయంత్రం గంటన్నర పాటు ముందుగా వెళుతున్నారు లోకల్ లో ఉన్నటువంటి ఉపాధ్యాయులు సొంత పనులకు చేసుకుంటున్నారు విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కోసం కృషి చేయాలని యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ ఆఫీస్ లో ఎంఈఓ అనితాదేవికి వివిధ ప్రభుత్వ పాఠశాలలో సమయపాలన పాటించని ఉపాధ్యాయుల పేర్లను వారికి వివరించడం జరిగింది మరిపెడ మండలంలో ఒక పాఠశాల ఉపాధ్యాయుడు ఉదయం లేటుగా రావడం వల్ల విద్యార్థులు గేటు దూకి స్కూల్ ఆవరణలోకి ప్రవేశించిన సందర్భంలో అక్కడికి యుఎస్ఎఫ్ఐ నాయకులు వీరబాబు వెళ్లి విద్యార్థులని గేటు ఎందుకు దూకారు అని అడిగితే మా సారు రాలేదు లేటుగా వస్తారు అందుకోసమే గేటు దూకాం అని విద్యార్థులు వివరణ ఇచ్చారు వీరబాబు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారికి మండల విద్యాశాఖ అధికారికి పాఠశాల ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల విద్యార్థులు గేట్లు దూకి పాఠశాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడతా ఉంది కాలుకాని చెయ్యి కానీ ఇరుగుతే ఎవరూ బాధ్యులు అని వీరబాబు అన్నారు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందినటువంటి విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో అభ్యసిస్తారు విద్యార్థులకు ఎలాంటి నష్టం జరిగిన పాఠశాల యాజమాన్యాలు బాధ్యత వహించాలని వీరబాబు అన్నారు ఎంఈఓ అనిత దేవి వివరణ ఇస్తూ పాఠశాల హెడ్మాస్టర్ కు శోకస్ నోటీసులు జారీ చేశాము కాకుండా చూస్తామని వారు అన్నారు విద్యాశాఖ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని యుఎస్ఎఫ్ఐ వీరబాబు మాట్లాడుతూ అన్నారు ఇలాంటి మళ్ళీ పునరత్వం అయితే ఆ పాఠశాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ మరిపెడ మండల

ఉపాధి హామీ పనులు మరియు నర్సరీలపై సమీక్ష సమావేశం

గూడూరు ప్రతినిధి జనవరి 07 నిజం చెబుతాం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై మరియు నర్సరీలపై డి ఆర్ డి ఓ మధుసూదన్ రాజు , ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు మరియు టిఏలతో సమీక్ష సమావేశం నిర్వహించి ఉపాధి హామీ పనులు త్వరలో ప్రారంభించవలసిందిగా ఆదేశించి మరియు ఇంకా ప్రారంభం కానీ పనులను వెంటనే మొదలుపెట్టవలసినదిగా ఆదేశించారు. ఇట్టి సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు టి ఏ లు ఈసీ మరియు ఎంపీడీవో వీరస్వామి మరియు తదితరులు పాల్గొన్నారు

జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య పిరికిపంద చర్య

- దోషులను కఠినంగా శిక్షించాలి
- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ డిమాండ్

పాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 7: చత్తీస్గఢ్ జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య చేయడం పిరికి పందల చర్య అని,దోషులను కఠినంగా శిక్షించాలి అని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ఎన్.యు.జె (ఐ) స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, జయశంకర్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జల్దీ రమేష్ లు యూనియన్ తరుపున డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వాస్తవాలను వెలికి తీసే జర్నలిస్టులను హత్యాలతో, భౌతిక దాడులతో భయభ్రాంతులకు గురిచేయాలనుకోవడం అవినీతిపరుల అవివేకమే అవుతుంది తప్ప, హత్యలు, భౌతిక దాడులకు జర్నలిస్టులు భయపడరనే విషయాన్ని ప్రభుత్వాలు గుర్తెరగాలని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగంలో భాగమైన అవినీతి కాంట్రాక్టర్లు తీరును, వారికి కాపలా కాస్తున్న ప్రభుత్వ యంత్రాంగం తీరును, తీవ్రంగా వ్యతిరేకిస్తూ దోషులకు కఠినంగా శిక్షించాల్సిందిగా యూనియన్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ దారుణ హత్య వ్యవహారంలో విచారణను వేగవంతం చేసేందుకు కాలపరిమితి విధించాలని, హంతకులను చట్ట ప్రకారం శిక్షించాలని టీ.ఎస్.జే యూ డిమాండ్ చేస్తుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం అంశాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ముకేశ్ చంద్రకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

మంత్రి చేతుల మీదుగా బహుమతులు అందుకున్న రైజింగ్ స్టార్ స్కూల్ విద్యార్థులు

మహాదేవపూర్ (భూపాలపల్లి) జనవరి 07 (నిజం చెపుతాం) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో, కాటారం సబ్ డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ ట్రస్మ ఆధ్వర్యంలో, నిర్వహించిన క్రీడా పోటీలలో, మండల కేంద్రంలోని రైజింగ్ స్టార్ పాఠశాల విద్యార్థులు సబ్ - జూనియర్ కబడ్డీలో మొదటి స్థానంలో నిలువగా, కాటారంలో నిర్వహించిన ప్రోగ్రాంలో, మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు.. బహుమతులు అందుకున్న విద్యార్థుల్ని మరియు పాఠశాల యాజమాన్యాన్ని మంత్రి అభినందించాడు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులు, పాఠశాలల కరస్పాండెంట్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జిల్లాలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకు సన్నద్ధం

- భూపాలపల్లి ఎం.ఎల్.ఎ గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి (నిజం చెపుతాం) జనవరి 7: తెలంగాణ పోరాట యోధులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషిచేసిన మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారం అందిస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుకు పూల బోకే అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవిని సైతం వదులుకున్న గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు . ఇప్పటికే ప్రభుత్వం ఆయన జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్డగట్ల శ్రీధర్, రాష్ట్ర రాజకీయ విభాగం నాయకులు గూట్ల తిరుపతి, ఇప్పకాయల నరసయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలిపాక ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు బొడ్డుల శంకర్, విక్రమ్ సేన, రాష్ట్ర రైతు విభాగం నాయకులు తుమ్మ రమేష్, రాష్ట్ర మీడియా సెల్ విభాగం నాయకులు సామల శ్రీనివాస్, శేఖర్ నాని, సుభాష్ కాలనీ ఆదర్శ పద్మశాలి సంఘం అధ్యక్షులు కొండ శీను, కార్యదర్శి దుబాసి రాజం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి క్యాతం అనిల్ కుమార్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి వంగ కుమారస్వామి, నాయకులు క్యాతం మహేందర్, దుబాసి సమ్మయ్య, రాచర్ల శ్రవణ్, తాళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మాకుల వేంకటేశ్వర సన్నిధిలో లక్ష తులసి అర్చన

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ జనవరి 07 నిజం న్యూస్ మహావిష్ణువుకు ప్రీతి పాత్రమైన ధనుర్మాసం పురస్కరించుకుని మున్సిపల్ కేంద్రంలోని సుప్రసిద్ధమైన మాకుల శ్రీ వేంకటేశ్వర ఆలయంలో లక్ష తులసి దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు నల్లన్ చక్రవర్తుల లక్ష్మి నరసింహా చార్యులు, పఖాల రఘురాం శర్మ ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి రంగనాథులకు ప్రత్యేక పూజలు లక్ష పుష్ప, తులసి అర్చన చేశారు. అనంతరం భక్తులు సామూహిక విష్ణు సహస్ర నామ స్తోత్రం, సౌందర్యలహరి పారాయణం తో పాటు గోవిందా నామాలు, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. కార్యక్రమంలో మరిపెడ తో పాటు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. నిష్కల్మషమైన మనస్సు తో కొలిచి కోరినంతనే భక్తి మాత్రం చేత స్వామి లో లీనమైన గోదాదేవి నేటి తరానికి మార్గదర్శి గా నిలిచిందని అర్చకులు తెలిపారు.

ఆర్థిక శాఖలో కాంట్రాక్టు ఉద్యోగాలు విషయంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో టైగర్ (కాకినాడ జిల్లా):కాంట్రాక్టు ఉద్యోగులందరికీ మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలన్న ఉద్యోగుల డిమాండ్‌కు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఆర్థికశాఖ సమాలోచనలు తదుపరి అనుమతి ఉన్న కాంట్రాక్టు పోస్టులకే మినిమం టైమ్ స్కేలును వర్తింప చేయాలని నిర్ణయించింది. ఈమేరకు జిఓ నెంబర్ 2ను సోమవారం విడుదల చేసింది. 2018లో ఏర్పాటుచేసిన 11వ వేతన సవరణ కమిషన్ సిఫార్సులపై 2021లో నిర్ణయం తీసుకుని, అందులో భాగంగా కాంట్రాక్ట్ ఉద్యోగులకు 2022 జనవరి నుంచి మినిమమ్ టైం స్కేల్ అమలు చేయాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ నిర్ణయం కాంట్రాక్టు ఉద్యోగులందరికీ అమలు కాలేదు. ఉదారవాద ఆర్థిక విధానాల్లో భాగంగా శాశ్వత ఉద్యోగ నియామకాలను గణనీయంగా తగ్గించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి బదులుగా కాంట్రాక్టు ఉద్యోగులను వివిధ శాఖల్లో నింపివేశాయి. వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలతో పాటు పలు రాష్ట్ర ప్రభుత్వ పథకాల్లోనూ కాంట్రాక్టు ఉద్యోగుల నియామకాలు పెద్ద ఎత్తున సాగాయి. అయితే, వీరి నియమాకాల్లో నిబంధనలను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శలు వెల్లువత్తుతున్నాయి. దీంతో మినిమం టైమ్ స్కేలు ప్రకారం అత్యధిక మందికి వేతనాలు అందని పరిస్థితి నెలకొందని కొందరు సంభందించిన శాఖ ఉద్యోగులు వాపోయారు. వివిధ శాఖల్లో ఉన్న ఉద్యోగులు తమకు కూడా మినిమం టైమ్‌స్కేల్ వర్తింపచేయాలని కోరుతున్నారు. ఈ విజ్ఞప్తులను పరిశీలించిన ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో ఆర్థికశాఖ అనుమతితో జరిగిన కాంట్రాక్టు నియమాకాలకే మినిమం టైమ్ స్కేల్ వర్తింపచేస్తామని పేర్కొంది. ఔట్ సోర్సిరగ్ ఉద్యోగులకు కూడా ఇది వర్తించదని జిఓలో ప్రభుత్వం పేర్కొనడం విశేషం.ప్రమాదాల్లో ఉద్యోగులు మరణించిన సమయంలో వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల పరిహారం, సాధారణ మరణం సమయంలో రెండు లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారని వారు తెలిపారు.

- కొత్త నియామకాలపై ఆంక్షలు దేనికి...?

ఇకపై కొత్త నియామకాలు వద్దంటూ ఆర్థికశాఖ స్పష్టం చేసిందని ఒక వేళ అత్యవసరంగా కావాలనుకుంటే తమ అనుమతి ముందుగా తీసుకోవాలని తేల్చిచెప్పింది. లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించిందని పేర్కొన్నారు.

-180 రోజులు ప్రసూతి సెలవులు...

అలాగే కాంట్రాక్టు మహిళా ఉద్యోగినులకు ఇద్దరు పిల్లల వరకు 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేస్తున్నట్లు ఆర్థికశాఖ పేర్కొందని ఈ సందర్భంగా వారు తెలిపారు.

రోగ నిరోధక శక్తి పెంపుతో వైరస్లు అదుపు..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో(రామరాజు) జనవరి 7 :-..5 ఏళ్ల క్రితం ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ కు పుట్టినిల్లుగా భావించే చైనాలో ఇప్పుడు మరలా మరో ప్రాణాంతక వైరస్ బయటపడిందని అయితే రోగ నిరోధక శక్తిని పెంచుకోవడం వల్ల ఇటువంటి వైరస్ ను అదుపు చేయవచ్చని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మనుషుల్లో శ్వాస వ్యవస్థ పై దాడి చేసే ఈ వైరస్ చలికాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని అన్నారు. జలుబు, దగ్గు, జ్వరం, ముక్కు నుంచి స్రావాలు కారడం, గొంతు నొప్పి, శ్వాస ఆడక పోవడం వంటి లక్షణాలు ఈ వైరస్ లో కనిపిస్తాయని అన్నారు. అయితే ఇంతవరకు మనదేశంలో ఈ వైరస్ ఎవరికి సోకలేదని అందుచేత ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

42 వ డివిజన్ స్వామినగర్ రాకపోకలకు పక్కా వంతెన నిర్మించాలి

- సిపిఎం డిమాండ్

- నగర పాలక సంస్థ కమిషనర్ వారు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి.

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో(రామరాజు) జనవరి 7:-... కాకినాడ నగర పాలక సంస్థ 42 వ డివిజన్ స్వామినగర్ పరిసర ప్రజల రాకపోకలకు పక్కా వంతెన నిర్మించాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ డిమాండ్ చేస్తోంది.ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ స్వామినగర్ ప్రాంతం 2015 లో కాకినాడ నగర పాలక సంస్థ లో విలీనమైందన్నారు. నగరానికి స్వామినగర ప్రాంతానికి తూరల వంతెన నిర్మించి చాలా కాలమైందన్నారు. గతంలో వంతెన ఐరన్ గ్రిల్ పాడైనప్పుడు ఇంద్రపాలెం మన ఊరు మన బాధ్యత సంస్థ వారు రిపేరు చేయించారని తెలిపారు. ప్రస్తుతం వంతెన రిపేర్ వల్ల రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందన్నారు. స్వామినగర్ నుండి విద్యార్థులు కాకినాడ లో చదువుకుంటారని, స్వామినగర్ పరిసర ప్రాంతాలు కూడా ఇటీవల అభివృద్ధి చెందడం వల్ల వంతెన పై ట్రాఫిక్ పెరిగిందన్నారు. వంతెన రిపేర్ వల్ల ట్రాఫిక్ కి అంతరాయం జరుగుతుందని, ప్రమాదకరంగా కూడా ఉందన్నారు. అదేవిధంగా వంతెనకు ఇరువైపులా అపారిశుధ్యం తాండవిస్తుందన్నారు. గౌరవ నగర పాలక సంస్థ కమిషనర్ వారు స్పందించి యుద్ధప్రాతిపదికన స్వామినగర్ ప్రాంతానికి పక్కా వంతెన నిర్మించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తోందన్నారు. అదేవిధంగా ఆ ప్రాంతంలో పారిశుధ్యం మెరుగుపరచాలని వీరబాబు ఒక ప్రకటన లో కోరారు.

మాకు మనసు ఉంటుందని చాటుకున్న టూ టౌన్ సీఐ ఎం అప్పలనాయుడు....

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు) జనవరి 7 :-..పోలీస్ అంటే ఎంతో కఠినాత్రంగా ఉంటారనుకుంటారు కానీ మాకు కూడా మనసుంది మానవ దృక్పథంతో మేము ఆలోచిస్తామని నిరూపించారు కాకినాడ టూ టౌన్ సీఐ ఎం అప్పలనాయుడు. ఈ నేపథ్యంలో కాకినాడ రామకృష్ణారావుపేటలో నివాసముంటున్న మీనా కుమారి అనే ఓ అనాధ మహిళ హత్య గావించబడినది ఆమెకు ఇద్దరు సంతానం వారికి కుటుంబ సభ్యులు ఎవరు లేకపోవడంతో నేను ఉన్నానంటూ భరోసా కల్పించారు కాకినాడ టూ టౌన్ సిఐ అప్పలనాయుడు. తమ పిల్లల వయసు కలిగిన ఈ పిల్లలను తమ పిల్లల రూపంలో కనిపిస్తున్నారని తన వంతు బాధ్యతగా భోజనం, వారికి కావలసిన వస్తువులను అలాగే సంక్రాంతికి వస్తున్నందున వారికి కొత్త దుస్తులు కొని అందిస్తున్నామని సీఐ అప్పలనాయుడు తెలిపారు. అనాధలైన ఈ పిల్లలను కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తగిలి షన్మోహన్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన పేర్కొన్నారు...పిల్లల బాధ్యతలకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఐసిడిఎస్ అధికారులకు పిల్లల బాధ్యతలను అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. త్వరలో ఐసిడిఎస్ అధికారుల ఆధ్వర్యంలో ఈ పిల్లలను గవర్నమెంట్ హాస్టల్ కు సంబంధించి గాని, లేదా ఎవరైనా దత్తతు తీసుకుంటే గనక వారికి ఈ పిల్లలను అప్పగించే విధానాలను చేపడతామని సీఐ అప్పలనాయుడు పేర్కొన్నారు.

అనర్హుల పింఛన్లు మాత్రమే తొలగిస్తారు..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో (రామరాజు) జనవరి 7 :-... రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక పెన్షన్లు తీసుకునే వారిలో అనర్హులను మాత్రమే గుర్తించి తొలగించడానికి సర్వే జరుగుతుందని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విభిన్న ప్రతిభావంతులు ఇతర కేటగిరీలలో అనర్హులు పింఛన్లు పొందుతున్నట్లు పలు ఫిర్యాదులు అందడంతో రాష్ట్ర ప్రభుత్వం సర్వే చేస్తుందని అన్నారు. పింఛనుదారులు నివాసం ఉంటున్నారా! మరణించారా! అందుబాటులో ఉన్నారా! లేరా అనే విషయాలను సచివాలయ సిబ్బంది పరిశీలించనున్నారని అన్నారు .అదేవిధంగా వికలాంగత్వం కలిగి ఉన్నారా లేదా అనే విషయాలను కూడా పరిశీలించనున్నారని అన్నారు. అర్హులను మాత్రం ఎట్టి పరిస్థితులలోను తొలగించరని అనర్హులను మాత్రం తొలగిస్తారని అడబాల తెలిపారు. ఈ కార్యక్రమంలో బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను గౌరవించాలి : సి.ఐ.కృష్ణ భగవాన్..

కాకినాడ జిల్లా సామర్లకోట నిజం బ్యూరో (రామరాజు) జనవరి 7 :సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ లో మంగళవారం ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు.తొలుత విద్యార్థులకు రంగ వల్లుల పోటీల ను సి.ఐ కృష్ణ భగవాన్, మున్సిపల్ కమిషనర్ శ్రీ విద్య,వార్డ్ కౌన్సిలర్ బలుసు వాసు లతో కలిసి ప్రారంభించారు.చక్కటి సృజనాత్మకతతో విద్యార్థులు తమ రంగోలి లతో ఆకట్టుకున్నారు.అనంతరం భోగి మంట ను సర్కిల్ ఇన్స్పెక్టర్ భగవాన్ వెలిగించి ప్రారంభించారు. పోలీస్ శాఖ తరపున పట్టణం లో ఎస్.పి.విక్రాంత్ పాటిల్,డి ఎస్ పి శ్రీహరి రాజు ఆదేశాలతో వార్డ్ కౌన్సిలర్ బలుసు వాసు చొరవతో సంక్రాంతి సంబరాలను ఈ పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపారు.విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగి సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో సంతోషం గా గడపాలని కోరారు.అనంతరం రంగవల్లుల పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు.పండగ వాతావరణం లో సంక్రాంతి సంబరాల నిర్వహణ పట్ల కౌన్సిలర్ వాసు అభినందనలు తెలిపారు.ఈ సంబరాల నిర్వహణకు తమ పాఠశాలకు అవకాశం ఇవ్వడం పట్ల హెచ్ ఏం సాయి రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ బడుగు శ్రీకాంత్,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ అడబాల కుమార స్వామి తదితర పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం పైలెట్ ప్రాజెక్టుకు మంత్రి సుభాష్ శ్రీకారం

- రక్తహీనత లేని రామచంద్రపురం సాధనే లక్ష్యం
- హార్ట్ స్ట్రోక్, క్యాన్సర్ మరణాలు తగ్గించడమే లక్ష్యం
- డయాలసిస్ యూనిట్ ఏర్పాటుకు కృషి
- వచ్చే మార్చిలోగా కార్యాచరణ అమలు
-రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం), జనవరి 7:(చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్)నిజం న్యూస్.. సమాజం బాగుండాలంటే అందరికీ సంపూర్ణ ఆరోగ్యం ఉండాలనే స్ఫూర్తితో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించిన రామచంద్రపురం నియోజకవర్గ ప్రజలు రుణం తీర్చుకునే దిశగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఒక ప్రక్క అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూనే మరో ప్రక్క సామాజిక సేవ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతున్నారు. ఇప్పటికే వికలాంగులు, వితంతువులు, వృద్ధులు, నిరుద్యోగులు పట్ల తనకున్న ఔదార్యాన్ని చాటుకుంటూనే తన వ్యక్తిగత నిధులను సైతం హెచ్చిస్తూ.. ఎవరికి కష్టం వచ్చినా నేనున్నానంటూ ఆర్థిక సహాయం చేస్తూ, ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవితంలో ఆనంద వెలుగులు నింపుతున్నారు. అదే కోవలో రామచంద్రపురం నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యవంతులై, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలనే మహోన్నత లక్ష్యంతో 'ఆరోగ్యమే మహాభాగ్యం పైలట్ ప్రాజెక్టు' కు శ్రీకారం చుట్టారు. ఆ వివరాలను మంగళవారం మంత్రి సుభాష్ మీడియా ప్రతినిధుల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ ...రామచంద్రపురం నియోజవర్గంలో హెల్దీ హార్ట్ మిషన్ ద్వారా హార్ట్ ఎటాక్ లు నియంత్రించేందుకు కార్యచరణ రూపొందించామని, ఈ బృహత్తర కార్యక్రమానికి, ప్రముఖ వైద్యులు కోట. సతీష్ తో పాటు, సి ఎస్ ఆర్ నిధులను ఇచ్చేందుకు ఒక ప్రైవేటు కంపెనీ సహకారం తీసుకుంటున్నామన్నారు. ముందుగా నియోజకవర్గంలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి, ఆరోగ్యం పట్ల వారిలో చైతన్యం, అవగాహన కల్పిస్తామన్నారు. నేటి ఆధునిక జీవనశైలి, మానసిక ఆందోళన,ఒత్తిడి, మద్యం, ధూమపానం తదితర అంశాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తామన్నారు. ఎక్కువగా పురుషులు హృదయ సంబంధ వ్యాధులతోనూ, మహిళలు క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని, ఈ వ్యాధులను గుర్తించేందుకు అవసరమైన స్క్రీనింగ్ టెస్ట్ లు అతి తక్కువ నామమాత్రపు రుసుముతో నిర్వహిస్తామన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం వ్యక్తిగత నిధులను కూడా కేటాయిస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. రామచంద్రపురం లో రక్తనిధి, అనాధ ఆశ్రయాలు ఏర్పాటుచేసి ఆదుకుంటామన్నారు. ప్రముఖ వైద్యులు కోట సతీష్ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గ ప్రజలకు మేలు చేయాలని సదుద్దేశంతో మంత్రి సుభాష్ హెల్దీ హార్ట్ మిషన్ కు ముందుకు రావడం గర్వకారణం అన్నారు. వ్యాధి ప్రారంభ దశలోనే జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఏడాదికి ఒకసారైనా బిపి, షుగర్, కొలెస్ట్రాల్, 2డి ఎకో, టిఎంటి, క్రియాటినిన్ వంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. తొలు త వ్యాధిపై అవగాహన కలిగి ఉండడం, వ్యాధిని గుర్తించడం, వైద్యం అందేలా చేయడం, అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి 90 నిమిషాల్లో వైద్యం అందేలా చూస్తే మరణాల రేటును తగ్గించవచ్చునని అన్నారు. నూటికి 20% మందికే ఆధునిక వైద్యం అందుతుందని, మిగిలిన 80 శాతం ప్రజలకు వైద్య సహాయం అందించడమే మా కర్తవ్యం అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే ఆకాంక్షతో ప్రజలకు మేలు చేయాలనే తపనతో రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ తీసుకున్న నిర్ణయాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గం అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యానికి కూడా పెద్దపేట వేస్తుండడంతో మంత్రి సుభాష్ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తూ మంత్రికి అభినందనలు తెలియజేస్తున్నారు..

జి.ఎస్.ఆర్ కన్ స్ట్రక్షన్స్ క్యాలెండర్ ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి...

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో (రామరాజు) జనవరి 7 :-... విశాఖపట్నంగీసాల శ్రీనివాసరావు కన్ స్ట్రక్షన్స్ క్యాలెండర్-2025 ను బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి చేతుల మీదుగా సెయిల్ స్వతంత్ర డైరెక్టర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,గోదావరి జోనల్ బిజెపి ఇన్చార్జి సాగి కాశీ విశ్వనాథరాజు అధ్వర్యంలో సోమవారం భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పురంధేశ్వరి మాట్లాడుతూ జి.ఎస్.ఆర్ కన్ స్ట్రక్షన్స్ అధినేత గీసాలు శ్రీనివాసరావు ద్వారా సామాన్యులకు సొంత కల నెరవేర్చుకునే విధంగా అందుబాటులో ధరలు ఉండాలని సూచించారు. అదేవిధంగా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో సొంత క్యాడర్ కలిగిన బలమైన నేతన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేటుకూరి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గంగరాజు,వినయ్,విక్రమ్, కేత శ్రీను, చొల్లంగి అర్జున్, పెండ్యాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి సంస్థాగత సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్ జనవరి 7...నిజం చెపుతాం న్యూస్...విశాఖపట్నంలో బీజేపీ సంయుక్త జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ సంస్థాగత ఎన్నికల నియమాకం,భవిష్యత్తు కార్యచరణ పై చర్చ జరిగినట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు డి పురందేశ్వరి, బీజేపీమంత్రులు,ఎమ్మెల్యేలు,ఎంపీలు,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించాలి..

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ (కరప) నిజం బ్యూరో (రామరాజు) జనవరి 7:- అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు, జెడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ ఎం. అనుపమ ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల పనితీరుపై ఎంపీపీ, జడ్పీటీసీ లు సమీక్షించారు. గ్రామ సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు లేవనెత్తిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు అధికారులకు సూచించారు. సమావేశంలో 2024-25 సవరణ బడ్జెట్, 2025-26 అంచనా బడ్జెట్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయటానికి ఉన్నాం... ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల (నిజం చెపుతాం) ప్రజలకు సేవ చేయడానికే నాయకులుగా మనం ఉంది అంతేగాని మన సొంత ప్రయోజనాల కోసం కాదు....బాపట్ల అభివృద్ధి విషయంలో రాజీ పడేదే లేదు.... వ్యక్తిగత విషయాలు హద్దు దాటకూడదు ప్రతి ఒక్కరికి వ్యక్తిగత జీవితం ఉంటుంది...ఉన్నవి లేనట్టు లేని ఉన్నట్లు మనుషుల మధ్య బేధాభిప్రాయాలను సృష్టించడం తగదు... బాపట్ల అభివృద్ధి విషయంలో రాజీ లేదు...కేంద్రం నుంచి నిధులు తేవడంలో ఎంపీ గారు బాగా పని చేస్తున్నారు...ఇద్దరము కలిసి బాపట్ల అభివృద్ధి పథంలో నడుపుతాంఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు

ఘనంగా శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్.. జనవరి 7..నిజం చెపుతాం న్యూస్..హసన్ బాధ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి 12వ వార్షికోత్సవం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించారు.శ్రీనివాస శర్మ బ్రహ్మత్వంలో తెల్లవారుజామున నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు సామూహికంగా స్వయంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసుకునేటట్లు కమిటీ వారు ఏర్పాట్లు చేశారు.కాకినాడ వాస్తవ్యులు పడవల పూర్ణ చంద్రమౌళి సూర్యకుమారి దంపతులచే మహాలక్ష్మీ శాంతి హోమం,శ్రీనివాస కళ్యాణం జరిగింది.

ప్రభుత్వ విద్యను రక్షించుకోవాలి...

- మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు) జనవరి 7: - యుటిఎఫ్ 17వ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభలు మూడోరోజు మంగళవారం ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రతినిధుల ప్రారంభ సభ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ప్రారంభ సందేశం సందర్భంగా మాది ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ మాట్లాడుతూ సమానత్వ భావజాలం తెలియాలంటే మన నినాదాన్ని బలంగా వినిపించాలన్నారు. సమాన భావజాల వ్యాప్తి జరిగితేనే మనం అనుకున్న విద్యా విధానం అమలుచేయగలమని చెప్పారు. కర్తవ్య నిర్వహణకు మన భావజాలం వ్యాప్తి చెందాలన్నారు. తీర్మానం చేసి అమలు చేయాలంటే మనకు వాళ్ళే గతి అనే భ్రమను వీడాలన్నారు. అప్పుడే ప్రభుత్వ విద్య బతుకుతుందన్నారు. ప్రజల భావజాలంపై అధికృత మీద మనకు అదుపు లేకపోవడం వల్ల రాష్ట్ర విభజన విషయంలో మనం అన్నదమ్ముల్లా విడిపోయామన్నారు. ఉపాధ్యాయులు ముఖ్యంగా దీనిని గమనించాలన్నారు. జగన్, చంద్రబాబు ఇద్దరు నమ్మకమైన ప్రాణమిత్రులని, 2047 డాక్యుమెంట్‌లో విద్యను బలోపేతం చేయడం కానీ ఖాళీలను భర్తీ చేయడం కానీ లేవన్నారు. ఈ రెండు రాజకీయ పార్టీలే మనకు గతి అనే భ్రమను వీడాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ 50 ఏళ్ల ఉపాధ్యాయ ఉద్యమంలో తాను కూడా భాగస్వామ్యం అయినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థని పూర్తిగా నాశనం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వమైనా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే ప్రయత్నం చేయాలని కోరారు. అయితే ఈ ప్రభుత్వం 24 వేల స్కూళ్లను ఎకో ఉపాధ్యాయ పాఠశాలలుగా మార్చాలని ప్రయత్నాలు చేస్తుందని దానిని తిప్పికొట్టేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రైవేటు విద్యను, ప్రైవేటు వైద్యాన్ని మధ్యతరగతి ప్రజలు సైతం అంగీకరించే విధంగా ప్రభుత్వాలు సఫలం అయ్యాయన్నారు. గుంతలు పూడ్చడానికి అవకాశం ఇచ్చామని కాంట్రాక్టర్లకు చెప్పి టోల్ ప్లాజాలను ఏర్పాటు చేసి ప్రజల వద్ద నుంచి ముక్కు పిండి సొమ్ములు వసూలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం చేయడం శోచనీయమన్నారు. వచ్చే ఐదారేళ్లలో ప్రభుత్వ విద్యారంగం మరింతగా తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కోబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశాన్ని పాలించిన అశోకుడు, అక్బర్ భారతదేశ లౌకికత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నం చేశారన్నారు. కానీ నేటి పాలకులు భారత లౌకిక రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. సాంస్కృతిక ఉద్యమాలను నిర్మించాలని, విశాలమైన ఐక్యతా వేదికలను మనం సృష్టించాలని, మా చేతుల్లో ఉన్నంతకాలం మీ పిల్లల భవిష్యత్తు మాది అని తల్లిదండ్రులకు హామీ ఇవ్వాలని, సమాజంలోనూ, సంఘంలోనూ ఐక్యతను తీసుకురావడానికి ఉపాధ్యాయులంతా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ రాబోవు గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మనకు ప్రజాబలం మెండుగా ఉందని చెప్పారు. యూటీఫ్ నాయకునిగా, కార్యకర్తగా కర్తవ్యాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. బోధన పనులతో సహా ప్రజలతో నిరంతరం మమేకం కావాలన్నారు. అంతే కాకుండా నిరంతరం అధ్యయనం చేయాలని, క్రియాశీలక పోరాటాలు కొనసాగించాలని పిలుపునిస్తూ మరోసారి స్వర్ణోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి స్వర్ణోత్సవ మహాసభలకు ముఖ్య అతిథిగా విచ్చేసి సౌహార్ద సందేశం ఇచ్చారు. సమాజంలో ఏదైనా మార్పు రావాలంటే గురువుల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ఉపాధ్యాయులంతా కూడా సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు. తమ తల్లిదండ్రులు కూడా కడప జిల్లాలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని తెలిపారు. గురువులు తమ వృత్తి ద్వారా గౌరవాన్ని పెంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల యూటిఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీబిసీఎన్ సి ద్వారా విద్యా, వైద్య సేవల వ్యాప్తికి సహకారం అందిస్తా...

- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్..
మహా వైభవంగా 75వసంతాల వేడుకలు..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు) జనవరి 7 :-..కాకినాడ విద్య, వైద్యా, ఆధ్యాత్మిక రంగాల్లో కోట్లమందికి సేవలు అందించిన సిబిసిఎన్ సి నార్త్ బాప్టిస్ట్ సర్కార్ అసోసియేషన్ ఆవిర్భవించి 75 వసంతాలు పూర్తి చేసుకోవడం సామాన్య విషయం కాదని ఇటువంటి అసోసియేషన్ను సమర్ధ వంతంగా నిర్వహించడానికి సత్తా కలిగిన వ్యక్తులు బాధ్యతలు చేపట్టడం గర్వకారణం అని అటువంటి సంస్థ మరన్ని సేవలు అందించెందుకు తన వంతు సహకారం అందిస్తానని కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. మంగళవారం సిబిసిఎన్ సి ప్రాంగాణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు న్నర దశాబ్దాలు కాలంగా విద్య , వైద్యం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సి బి సి యన్సీ సమాజంలో పేద మధ్యతరగతి వర్గానికి గణనీయమైన సేవలందించిందని, అలాంటి సంస్థని అందరూ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది అన్నారు. ఈ నేపథ్యంలో కొత్త పాలక వర్గాన్ని ఆయన అభినందించారు. చైర్మన్ గా రెవరెండ్ డాక్టర్. ముత్తాబత్తుల రత్నకుమార్. ఎలక్షన్ కన్వీనర్ ముత్తాబత్తుల వెర్రియ్య (థామస్ గాబ్రియేల్) కె. సుకుమార్. పి. రత్నం రాజు,బి. బాలరాజు, కృష్ణ విజయబాబు లు నూతన పాలక వర్గంలో కీలక భూమిక పోషించనున్నారు.

10న పిఠాపురంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన..

కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో(రామరాజు) జనవరి 7 :రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదల పవన్ కళ్యాణ్ ఈ నెల 10న పిఠాపురం పర్యటన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా ప్రజా పరిషత్, పంచాయతీ, డ్వామా, పశుసంవర్ధక శాఖ అధికారులు, జనసేన నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరావుతో కలిసి ఉప ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను పరిశీలించారు.పిఠాపురం, గొల్లప్రోలు మండలాలోని మల్లం గ్రామంలోని గోకులం, విరవాడ, చేబ్రోలులో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలల మైదానాలు, పిఠాపురం మున్సిపాలిటీలో ఆర్ఆర్బీహెచ్ఆర్ జూనియర్ కళాశాల, పిఠాపురం పురపాలక ఉన్నత పాఠశాల, మైదానం, కుమారపురం గోకులాలు, గొల్లప్రోలు మండల ప్రజా పరిషత్తు కార్యాలయం దగ్గర నూతనంగా నిర్మిస్తున్న మండలం రెవెన్యూ అధికారి కార్యాలయం, యుపీహెచ్సీ భవనం, పొంపుహౌసులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాటిపర్తి గ్రామంలో జరుగుతున్న మంచినీటి పైపు పనులను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జేడ్పీ సీఈవో వీవీవీఎస్. లక్ష్మణరావు, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి వి.రవికుమార్, పశు సంవర్ధక శాఖ జేడీ ఎస్.సూర్యప్రకాష్ రావు, పిఠాపురం మున్సిపాలిటీ కమిషనర్ కనకారావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఆంజనేయస్వామికి మూడోసారి గజమాల సమర్పించిన భక్తుడు శివ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)(చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్..)జనవరి 7..నిజం న్యూస్...మచంద్రపురం పట్టణం చప్పిడి వారి సావరంలో కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి 18వ వార్షిక మహోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన సుంకర శివకుమార్ అనే ఆంజనేయస్వామి భక్తుడు వరుసగా మూడోసారి స్వామికి గజమాల సమర్పించారు. గజమాల ధరించిన ఆంజనేయస్వామి భక్తులకు నేత్రపర్వంగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మోడరన్ కాలేజీ నందు ఫిజిక్స్ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న భక్తుడు శివకుమార్ మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాలుగా స్వామి వారికి గజమాల సమర్పించడం సుకృతంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.చప్పిడి వారి సావరం ప్రముఖులు, శ్రీ అభయాంజనేయ స్వామి కమిటీ సభ్యులు సహకారంతో ప్రతి సంవత్సరం భారీ ఎత్తున స్వామి వారి సన్నిధిలో అన్న సమారాధన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఘనంగా శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా ఇంచార్జ్.. జనవరి 7..నిజం చెపుతాం న్యూస్.హసన్ బాధ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి 12వ వార్షికోత్సవం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించారు.శ్రీనివాస శర్మ బ్రహ్మత్వంలో తెల్లవారుజామున నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు సామూహికంగా స్వయంగా అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం చేసుకునేటట్లు కమిటీ వారు ఏర్పాట్లు చేశారు.కాకినాడ వాస్తవ్యులు పడవల పూర్ణ చంద్రమౌళి సూర్యకుమారి దంపతులచే మహాలక్ష్మీ శాంతి హెూమం,శ్రీనివాస కళ్యాణం జరిగింది.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధికంగా పాల్గొన్నారు అదేవిధంగా కాకినాడ వాస్తవ్యులు రుక్మిణి, అమ్మవారికి పలు రకాల స్వీట్లతో సారే ఇవ్వడం జరిగింది,ఇందులో భాగంగా 300 చీరలు మహిళా భక్తులకు పసుపు కుంకుమలతో ప్రసాదంగా అందజేసారు.అనంతరం మధ్యాహ్నం దాదాపు 1500 మంది భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు,ఆలయ కమిటీ చైర్మన్ గొల్ల పళ్ళ పద్మరాజు,చేనేత శ్రామిక నాయకులు దొంతంశెట్టి సత్య ప్రకాష్,బట్ట శ్రీను,కాలెపు గంగాధరం,కమిటీ సభ్యులు గోరు సత్యనారాయణ,వీవీఎస్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ పిల్లి సూర్యప్రకాష్,సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు,చింతపల్లి వీరభద్ర రావు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ బిఈడి మాట్లాడుతూ...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జనవరి 7 (నిజం చెబుతాం)తెలంగాణ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలసంస్థ, గురుకులపాఠశాలలో 5తరగతి చదువుటకై వి టి జి సెట్ - 2025-26 విద్యాసంవత్సరానికి ఉమ్మడిప్రవేశ పరీక్ష ప్రకటన వెలువడిందికావున తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు అభివృద్ధి చెందిన ఇతర వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యనుఅందిస్తూ వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికితీస్తూ ఆవిద్యార్థులకు 21శతాబ్దపు సవాలను ఎదుర్కోవడానికి సిద్ధంచేస్తుంది. ఈ లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ జనరల్ గురుకుల పాఠశాలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పింది.ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న ఈగురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశమునకై తేదీ 23-02-2025నాడు ఉదయం11గంటలనుండిమధ్యాహ్నం1గంటల వరకుఅన్ని జిల్లాలలో ప్రవేశపరీక్ష నిర్వహించబడును కావునఅర్హులైనఅభ్యర్థులు తేదీ21-12-2024నుండి 01-02-2025వరకు ఆన్లైన్లో అప్లికేషన్ చేసుకోగలరని తెలియజేస్తూ మరింత సమాచారంకొరకై టీజీరెస్ వెబ్ సైట్ ను సంప్రదించగలరు ముఖ్యంగా గ్రామాలలో ఉండే నిరుపేద నిరక్షరాశులకుటుంబాలలో చదువుకునే పిల్లలకు ఈవిషయాన్ని తెలియజేయగలరు.

ఉప్పల్ నియోజకవర్గానికి రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయండి

- జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి ని కోరిన పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 (నిజం చెబుతాం) ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం రూ.30 కోట్ల నిధులు కేటాయించాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కోరారు. పరమేశ్వర్ రెడ్డి మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో 10 డివిజన్లకు ఒక్కొక్క డివిజన్ కు మూడు కోట్ల చొప్పున మొత్తం రూ.30 కోట్ల నిధులను కేటాయించాలని ఈ సందర్భంగా కమిషనర్ ను కోరడం జరిగింది.

మల్లాపూర్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 7 (నిజం చెబుతాం)మల్లాపూర్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళవారం ఓల్డ్ మల్లాపూర్ ఇదమ్మ టెంపుల్ వద్ద 60 లక్ష ల రూపాయలతో సీ సీ రోడ్ నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఈ ప్రవంతి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జ నవరి 7(నిజం చెబుతాం)మంగళవారం మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది.హబ్సిగూడ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ %ఉ% చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు.ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

బీజేపీ ఆఫీస్ ని ముట్టడించిన ఉప్పల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 (నిజం చెబుతాం) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి పిలుపుమేరకు మంగళవారం ఏఐసీసీ అగ్ర నాయకురాలు, వయానాడ్ ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ పై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాజీ ఎంపీ రమేష్ భిధురి ని వెంటనే క్షమాపణ చెప్పాలని అలాగే బీజేపీ నుండి సస్పెండ్ చేయాలని దిష్టిబొమ్మ దహన మరియు బీజేపీ ఆఫీస్ ని ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ముట్టడివ్వడం జరిగింది.కావున ఈ కార్యక్రమం లో మల్లాపూర్ యూత్ అధ్యక్షులు జయంత్,కాప్రా అధ్యక్షులు ప్రశాంత్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సచిన్,బాపి రెడ్డి,వినేష్,పాషా, మహేష్,తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 (నిజం చెబుతాం)కాప్రా మండల పరిధిలోని 75 మంది లబ్ధిదారులకు(75 లక్షల రూపాయలు) కాప్రా ఎం ఆర్ ఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాప్రా మండల తహసిల్దార్ సుచరిత , కార్పొరేటర్లు స్వర్ణ రాజు శివమణి, శ్రీదేవి యాదవ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో సుమారు 70 కోట్ల దోపిడీ కృతిక ఇన్ఫ్రా డెవలపర్స్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 7 (నిజం చెబుతాం) మంగళవారం ఉదయం ఉప్పల్ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర ధర్నాకు దిగిన కృతిక ఇన్ఫ్రా బాధితులు, సర్వేనెంబర్ 215లో 14 వేల గజాల ల్యాండ్ లో 8000 గజాల ల్యాండ్ ను కృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ డైరెక్టర్స్ ధూబావత్ శ్రీకాంత్ శశికాంత్ ధూమావత్ భూక్య ఖరీదు చేసి ఫ్రీ లాంచింగ్ పేరుతో 2020 -2024 వరకు అపార్ట్మెంట్లో ఫ్లాట్స్ కట్టిస్తామని 170 మంది బాధితుల దగ్గర 40 నుండి 60 లక్షల వరకు వసూలు చేసిన క్రీతిక ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ నాలుగు సంవత్సరాల నుండి ఫ్లాట్స్ కట్టకుండా కాలయాపన చేస్తున్న కృతిక ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ మా డబ్బులు మా కన్నా ఇవ్వండి, లేదా ఫ్లాట్స్ అన్న కట్టియండి అని బాధితుల ఆందోళన.డబుల్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారని ఉప్పల్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్న 170 మంది బాధితులు ఫ్రీ లాంచింగ్ పేరుతో క్రీతిక ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ సుమారు 70 కోట్ల వరకు మోసం చేసిందంటూ బాధితుల ఆందోళన...

ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద ట్రాపిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 (నిజం చెబుతాం) ఉప్పల్ రింగ్ రోడ్డులో ఉప్పల్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా కారు డోర్ అద్దాలకు బ్లాక్ స్ట్రిక్కర్ ఉన్న వాహనాలను ఆపి తొలగిస్తున్న ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి, ఇతర సిబ్బంది,రూల్స్ కి విరుద్ధంగా ఉంటే చర్యలు తప్పవంటున్న ఇన్స్పెక్టర్ లక్ష్మీ మాధవి

మాజీ ముఖ్యమంత్రిని కలిసిన మాడ్గుల మండల బిఆర్ఎస్ నాయకులు

మాడ్గుల జనవరి 07 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని అందుగుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ చిత్తాపురం నిరంజన్, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు చిత్తాపురం అనిల్ మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును నూతన సంవత్సరం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు వారు చెప్పారు. త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలలో మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాలలో టిఆర్ఎస్ అభ్యర్థులు అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవాలని మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వారికి సూచించినట్టు వారు చెప్పారు. అందుకు అనుగుణంగా మండలంలో పార్టీ కోసం సహాయ శక్తుల పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపులో తమ వంతు పాత్ర పోషిస్తామని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

పద్మశాలి టౌన్ షిప్ అభివృద్ధికి కృషి చేస్తా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 (నిజం చెబుతాం)పద్మశాలి టౌన్ షిప్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళ వారం డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్ లో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే కాంపౌండ్ వాల్ కి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాసం మహిపాల్ రెడ్డి, డి ఇ బాల కృష్ణ ఏ ఇ కీర్తి పద్మశాలి టౌన్ షిప్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, భరత్, చంద్ర శేఖర్ రెడ్డి, మురాలి, గణేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

హరి హర క్షేత్రం, చిలుకానగర్ లో శ్రీ చిలుకశ్వేర అంజనేయ గాయత్రి మాత దేవాలయం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 7 (నిజం చెబుతాం) చిల్కానగర్ శివాలయం పునః నిర్మాణానికి చిలుకానగర్ వాస్తవ్యులు దేశిడి రంగయ్య లక్ష్మి వారి కూమారుడు శ్రీనివాస్ దంపతులు గారు రూ??లు 51,116/- (యాభైఒక వేయి ఒక వందల నూట పదహారు రూపాయలు)లను వారి వంతు విరాళంగా అందజేశారుఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారి కుటుంబ సభ్యుల దాతృత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తూ, ఆ పరమేశ్వరుడు వారికి, వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలను మరియు అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నాముఈకార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు,

యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్ ని సన్మానించిన రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, జనవరీ 07 (నిజం చెపుతాం) : - నూతన జూబ్లీహిల్స్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్ ని సన్మానించిన రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్. ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా విజయం సాధించిన సందర్భంగా మారమోని శ్రీశైలం యాదవ్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో సన్మానించిన రాజ్యసభ ఎం.పీ మందాడి అనిల్ కుమార్ యాదవ్ గారు ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీశైలం యాదవ్ అని అభినందించారు అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని ఎల్లవేళలా అభివృద్ధి కార్యక్రమాలలో ఎంపీ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. శ్రీశైలం మాట్లాడుతూ మీ నమ్మకాన్ని పోగొట్టనని అనిల్ కుమార్ యాదవ్ కి ధన్యవాదాలు తెలిపారు.

చైనా వైరస్ పట్ల అప్రమత్తంగా ఉందాం...

- మారబోయిన అనిల్ కుమార్ యాదవ్.

శేరిలింగంపల్లి జనవరీ 07 (నిజం చెపుతాం) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకుందాం చైనాలో ప్రబలిన వైరస్ పట్ల ఆందోళన వద్దు సాధారణ ఫ్లూ, జలుబు లక్షణాలు కనిపిస్తాయి మాస్క్ ధరించే అలవాటును కొనసాగించాలి పుష్కలంగా నీరు తాగుతూ పౌష్టికాహారం తినాలి షేక్ హ్యాండ్ వద్దు.. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మొద్దు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రజలు జాగ్రత్తగా ఉండాలి అని తెలిపారు.

వైకుంఠ ఏకాదశికి ముస్తాబవుతున్న రంగనాథ స్వామి టెంపుల్...

- ఈ నెల 10 నుండి 15 వరకు వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు...
- వైకుంఠ నాధున్ని దర్శించుకోనున్న సుమారు రెండున్నర లక్షలు భక్తులు ఆలయ ఫౌండర్ ఎస్టీ చారి...
- బ్రోచర్ ను విడుదల చేసిన కార్పొరేటర్లు, ఆలయ పూజారులు...

గండిపేట్, జనవరి 7 (నిజం చెపుతాం): వైకుంఠ ఏకాదశికి జియాగూడలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు దేవస్థానం ఫౌండర్ ట్రస్ట్ శృంగారం త్రివేంగలాచార్యులు ఎస్టీ చారి, ఆలయ ప్రతినిధి శృంగారం శేషాచార్యులు శ్రీనివాస రంగనాథ చార్యులు తెలిపారు. మంగళవారం ఆలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ప్రభుత్వ సహాయ సహకారాలు అందుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా స్థానిక నాయకులతో పాటు ప్రజలందరూ సహకరించాలని వారు పేర్కొన్నారు. ఆలయాన్ని అంగరంగ వైభవంగా ముస్తాబ్ అవుతుందని వారు పేర్కొన్నారు వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని ఈ నెల 10వ తేదీన శ్రీరంగనాధుని దర్శనం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు కొనసాగుతుందని వారు తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు లక్షలాదిమంది నగరం నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా దేవాలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని వారు ఈ సందర్భంగా తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ కేడ్లను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు సుమారు 350 మంది పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఉత్సవ కార్యక్రమం బ్రోచర్ని కూడా ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో బేగం బజార్ కార్పొరేటర్ జి. శంకర్ యాదవ్, జియాగూడ కార్పొరేటర్ బోయిన్ దర్శన్, టిఆర్ఎస్ ఇన్చార్జి జీవన్ సింగ్, కులుసుంపుర పోలీస్ డివిజన్ ఏసిపి మున్వర్, ఇన్స్పెక్టర్ సునీల్ తో పాటు వివిధ శాఖల అధికారులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

క్రింద మురుగునీరు పైన మంచినీరు

- ప్రజలు త్రాగేది ఎలా...

మాడ్గుల జనవరి 07 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో గత కొన్ని నెలల నుండి ఇర్విన్ నుండి ఆమనగల్ వెళ్లె రహదారికి సమీపంలో ఎస్సీ కాలనీలోని పోచమ్మ దేవాలయం దగ్గర ఉన్న మంచినీటి ట్యాంక్ చుట్టూ మురుగు నీరు నిలవడంతో మంచినీరు పట్టుకోవడానికి ట్యాంక్ దగ్గరికి వెళ్లే ప్రజలు నాన ఇబ్బందులకు గురవుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ విషయంపై గ్రామ ప్రత్యేక అధికారి చొరవ చూపి మంచినీటి ట్యాంక్ దగ్గర నిల్వ ఉన్న మురుగు నీరు వేరే ప్రదేశానికి తరలించేందుకు ఏర్పాటు చేయాలని మంచి నీటిని తీసుకువెళ్ళే ప్రజలు కోరుతున్నారు.



లింగంపల్లి మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తాం...

- కార్పొరేటర్ నాగేందర్ యాదవ్.

శేరిలింగంపల్లి, జనవరీ 07 (నిజం చెపుతాం) : - ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ, జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ కమీషనర్ ముకుంద్ రెడ్డి, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. రూ. 4కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న అండర్ బ్రిడ్జి కల్వర్ట్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల వెజిటేబుల్ మార్కెట్, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ను జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరేఖపూడి గాంధీ, గౌరవ జిహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి , డిప్యూటీ కమీషనర్ ముకుంద రెడ్డి తో కలిసి శేరిలింగంపల్లి గౌరవ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ (ఎర్లీ మార్నింగ్ విజిట్) పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్ యూ బీ) వద్ద వరద ముంపు సమస్యకు యుద్ధప్రాతిపధకన శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద రూ. 4 కోట్ల అంచనావ్యయంతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించారు. అనంతరం వెజిటేబుల్ మార్కెట్ అభివృద్ధి, సుందరికరణ చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు, ప్రధానంగా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, చెరువు కట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులతో అనతికాలంలోనే గోపి చెరువు రూపురేఖలు మార్చుకుని ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేందుకు సిద్ధం అయ్యేలా మేయర్ ఫోన్లో మాట్లాడి చర్యలు చేపట్టమని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పరిసరాల పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రోగాల బారిన పడకూడదని సూచించారు. అనంతరం గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనదారులు గుల్మోహర్ పార్క్ సిగ్నల్ వద్ద ఎదురుకుంటున్న ట్రాఫిక్ సమస్యను మేయర్ కి, ఎమ్మెల్యే కి కార్పొరేటర్ వివరించారు, రోడ్డు వైడ్నింగ్ చేసి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జోనల్ కార్యాలయం ఎదురుగ నూతనంగా చేపట్టిన ప్రధాన రహదారి రోడ్డు వైడ్నింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అల్ హెచ్ ఓ డీస్, ఈ ఎన్ సీ భాస్కర్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ అధికారులు ఎస్ సీ శంకర్, ఈఈ దుర్గా ప్రసాద్, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, డివిజన్ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ ప్రెసిడెంట్ వీరేశం గౌడ్, సీనియర్ నాయకులు హబీబ్ భాయ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొండల్ రెడ్డి, పురం విష్ణువర్ధన్ రెడ్డి, రాంచందర్, పవన్, మార్కెట్ వైస్ ప్రెసిడెంట్ ఖాజాపాషా, రాజు, లాల, మోహిద్, అజీమ్, రాంచందర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి నియోజకవర్గానికే గర్వకారణం

- సుద్దపల్లి మాజీ సర్పంచ్ గ్యార నరసింహ..

మాడ్గుల జనవరి 07 (నిజం చెపుతాం):ప్రజా పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి కల్వకుర్తి ముద్దు బిడ్డ,కేంద్ర మాజీ మంత్రివర్యులు,ఉత్తమ పార్లమెంటరీయన్ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి పేరు, ఉమ్మడి మెదక్ జిల్లాలోని సింగూర్ ప్రాజెక్టుకు ఉప ముఖ్యమంత్రి తండ్రి రాజనర్సింహ పేరు పెట్టడం హర్షదాయకమని మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గ్యార నరసింహ,మాడ్గుల మండల రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ అన్నారు.ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతు నాటి పార్లమెంటు వాణిలో తెలంగాణ బిల్లు ఆమోదం కోసం అశేష క్రృషి చేసి సాధించడమే కాకుండా ముఖ్యమంత్రి పదవినే త్యాగం చేసిన ఆధ్యులు కేంద్ర మాజీ మంత్రివర్యులు స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి అని వారు గుర్తు చేశారు.నాటి కేంద్ర ప్రభుత్వంలో జరిగిన పరిణామాలతో మంత్రివర్గంలో తన పోర్టు ఫోలియో మార్చినా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మచ్చలేని, ఒణకని, బెణకని జైపాల్ రెడ్డి పట్టణ రోడ్డు విస్తరణ,మెట్రో రైలు లాంటి చిరకాలం గుర్తుండే శాశ్వత ప్రాజెక్టులు తెచ్చిన వారి దార్శనికతకు మానవీయ కోణంతో తగిన గుర్తింపు నిచ్చిందుకు రాష్ట్ర క్యాబినెట్ మంత్రి వర్గానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి, అభ్యుదయ ఫౌండేషన్ చైర్మన్ సూదిని పద్మా రెడ్డికి, సూదిని మనోహర్ రెడ్డికి, టీపిసిసి కార్యదర్శి సూదిని రామ్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ కాలేజీలో మూడు నెలల వరకు ఉచిత భోజనం

- అన్నదాత షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్ నగర్ నిజం చెపుతాం జనవరి 7 రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణ ప్రభుత్వ కాలేజీలో మూడు నెలల వరకు ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సొంత ఖర్చుతో ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ పేదింటి విద్యార్థులు ఉన్నత స్థాయికి చదువు మీద శ్రద్ధ వహించి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ గొప్ప స్థాయికి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గొప్ప పేరుతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఈనాటి విద్యార్థులను చూసి రేపటి విద్యార్థులు మిమ్మల్ని చూసి గర్వపడాలి బావి భవిష్యత్తుకు పేరును ప్రతిష్టించాలి అని విద్యార్థులకు ఎలాంటి అవసరమైన నా దృష్టికి తీసుకురావాలని విద్యార్థుల కోసం నా శక్తివంతంగా కృషి చేస్తానని తెలిపారు ఈ మధురమైన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సీనియర్ పాత్రికేయులు వారి చదువు ఎదుగుదల గురించి విద్యార్థులతో పంచుకొని విద్యార్థులు మంచి బాటలో నడవాలని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలుపుకున్నారు షాద్నగర్ గవర్నమెంట్ కాలేజ్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను పూర్వ విద్యార్థులు పాత్రికేయులు నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే శంకర్ కీ హృదయపూర్వకంగా అభినందనలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో భోజనం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు షాద్నగర్ జర్నలిస్టులు మరియు కార్యకర్తలుపాల్గొన్నారు

కాంగ్రెస్ గూండాల్లారా ఖబర్దార్....

అంబర్పేట్: జనవరి07(నిజం చెబుతాం)బీరెల్లి మనోజ్ యాదవ్లిఈరోజు తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లాగా వ్యవహరిస్తూ.. రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని ఇది పిరికిపిందల చర్య అని బీజేవైఎం సెంట్రల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బీరెల్లి మనోజ్ యాదవ్ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తున్నా ననిపోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర బీజేపీ ఆఫీస్ గేటు వద్ద దాడికి పాల్పడటం దుర్మార్గం అని బీజేపీ కార్యాలయం వరకు చేరుకుని రాళ్లు, కర్రలతో కాంగ్రెస్ గూండాలు పోలీసుల సమక్షంలో, పోలీసులతో కలిసి వచ్చి ఆఫీస్ పైన, బీజేపీ కార్యకర్తలపైన దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని అని బిజెపి నాయకులు మండిపడుతున్నారు

కుంగ్ ఫు పోటీల్లో షాద్ నగర్ ఆక్సిఫోర్డ్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

షాద్ నగర్ నిజం చెపుతాం జనవరి 7 షాద్ నగర్ పట్టణంలోని కుంట్ల రామిరెడ్డి గార్డెన్లో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన 38వ ఆల్ ఇండియా లెవల్ ఓపెన్ కరాటే, కుంగ్ ఫు ఛాంపియన్షిప్ 2025 టోర్నమెంట్లో షాద్ నగర్ పట్టణానికి చెందిన ఆక్సిఫోర్డ్ హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.న్యూ పవర్ కుంఫు అకాడమీ మాస్టర్లు బాలరాజ్, హైమ్మద్ ఖాన్ మార్గదర్శకత్వంలో పోటీల్లో పాల్గొన్న ఈ విద్యార్థులు స్పైరింగ్ విభాగంలో అద్భుతంగా రాణించారు. ముఖ్యంగా, ఎండీ. ఫరకన్ అలీ తన ప్రతిభను చాటుకుని గోల్డ్ మెడల్ గెలుచుకుని ప్రశంసలు అందుకున్నాడు.ఈ సందర్భంగా పాఠశాల యజమానులు రిజ్వాన్ విద్యార్థిని ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా, ఫరకన్ తండ్రి రహమాత అలీ కూడా తన కుమారుడిని అభినందించి, తల్లిదండ్రులుగా పిల్లల్ని క్రీడల్లో రాణించేందుకు ప్రోత్సహించాలని కోరారు.

ముగ్గుల పోటీలలో బహుమతులు ప్రధానం చేసిన ఎస్సై విజయలక్ష్మి

- జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు

భద్రాచలం జనవరి 7 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలంలోని స్థానిక ఏ ఎస్ ఆర్ కాలనీలో, జిమ్ కోచ్ రవి అండ్ టీం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ ముగ్గుల పోటీలకు భద్రాచలం ఎస్సై విజయలక్ష్మి,ని ముఖ్య అతిథిగా మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను,వ అతిథులుగా ఆహ్వానించారు.ఈ ముగ్గుల పోటీలలో 35 మంది పాల్గొనగా వీరిలో ఫస్ట్,సెకండ్, థర్డ్, ప్రైజులను న్యాయ నిర్నేతలు డిక్లేర్ చేసి వారికి వచ్చిన అతిథుల చేతుల మీదగా బహుమతులు ఇవ్వడం జరిగింది.ముగ్గుల పోటీలలో పాల్గొన్న మిగిలిన వారందరికీ కూడా ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డి మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ అనేది మన తెలుగు రాష్ట్రాలకు ముఖ్యమైన పండుగని, ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాలలో ఈ పండగ వాతావరణం ఎక్కువగా కనిపిస్తుందని, సంక్రాంతి అనగానే ముందు గుర్తు వచ్చేది , అందమైన రంగవల్లికలు, గాలిపటాలు ఎగరవేయడం, అంతేకాకుండా గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కోలాహలం, సాంప్రదాయమైన వస్త్రాలతో, ఆనందకరమైన నృత్యాలతో పల్లె సీమలన్నీ సంతోషంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఎస్ఐ విజయలక్ష్మి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ, జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, గుగులోతు శోభన్ నాయక్ (ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్) మహంతి వెంకటకృష్ణాజి (నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టర్) మరియు పూర్ణ, కృష్ణ, జిమ్ కోచ్ రవి అండ్ టీం సభ్యులు మరియు కాలనీవాసులుపాల్గొనడం జరిగింది.

గొల్ల కురుమ సమస్యలపై వినతి పత్రం అందించిన రాష్ట్ర సలహాదారి భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి, జనవరీ 07 (నిజం చెపుతాం) : - తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం సార్ కి గొల్ల కురుమ సమస్యలపై వినతి పత్రం అందించిన రాష్ట్ర సలహాదారి భేరి రామచందర్ యాదవ్. ఈరోజు తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర సలహాదారి బేరి రామచందర్ యాదవ్ కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమ ఆర్థిక అభివృద్ధి కోసం మినీ పాల డైరీలు ఏర్పాటుచేసి యాదవ కార్పొరేషన్ ద్వారా యాదవ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా 20 శాతం ఉన్న గొల్ల కురుమలకు రాజకీయ రంగంలో జనాభా ప్రతిపాదికన ప్రకారం సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి జడ్పీ చైర్మన్లు ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు ప్రాధాన్యత కల్పించాలని చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది కార్యక్రమంలో శివ ముదిరాజ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, కృష్ణ యాదవ్, రవి యాదవ్, రాజేష్, కుమారి, గొల్ల కురుమ సోదరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సోమసాత్ బాపు బోదనలు ఆచరనీయం

- మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్..

మాడ్గుల,07 జనవరి (నిజం చెపుతాం) : బోగ్ బండార్ కార్యక్రమం జర్పుల తండా గ్రామ పంచాయతీలోని జంగు తండాలో మంగళవారం నిర్వహించడం జరిగింది. సోమసాత్ బాపు దేవాలయం నుంచి ప్రముఖ పూజారి సీతారాం బావోజి ముఖ్య అతిథిగా పాల్గొని నైవేద్యం సమర్పించి పూజలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్,సేవ నాయక్, వెంకట్ రామ్,లక్ష్మ నాయక్, రాగ్యనాయక్,గోపి నాయక్, లచ్చిరాం నాయక్,రూప్ల నాయక్,పాండు నాయక్, జన్యా నాయక్,గోల్య నాయక్, లోక్య నాయక్,లింబుడు నాయక్,బొడ నాయక్, రాములు నాయక్,బిక్కు నాయక్, తండా వాసులు భారీ ఎత్తున పాల్గొన్నట్టు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు జర్పుల విజయ్ కుమార్ నాయక్ వివరించారు

7వ వార్షికోత్సవం సందర్భంగా 50 కేజీల బియ్యం వితరణ

- సమాచారం గ్రూప్ సేవలు అభినందనీయం
- పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి

భద్రాచలం, జనవరి 07 నిజం చెబుతాం న్యూస్ ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సమాచారం వాట్సప్ సోషల్ మీడియా గ్రూపు 7వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని చర్ల రోడ్డులో ఉన్న కిరణ్ ఫ్లెక్స్ ప్రింటింగ్ వద్ద మంగళవారం కుమారి అనే నిరుపేద మహిళకు 50 కేజీల బియ్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాచలం పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి,హాజరైమాట్లాడుతూ.పట్టణంలోని అనేక విషయాలను గ్రూపు ద్వారా అధికారులతో పాటు ప్రజలకు నిమిషాల్లో చేరవేస్తుంది అన్నారు.అదేవిధంగా గోదావరి వరదలు సమయంలో గ్రూపు కీలక పాత్రపోషించడంహర్నినియమన్నారు.సమాజంలో తమ వంతు బాధ్యతగాసమాజసేవ,చేస్తూముందుకువెళ్ళడం సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో సమాచారం న్యూస్ తో పాటు మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో టైలర్ మోహన్,కోకిరల రవి కుమార్, పావురాల హరీష్, కొప్పనాతి శాంతారావు, గోపి మీసాల, గ్రూప్ అడ్మిన్ విజ్జిగిరి రాజా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆసామాజిక బాధ్యతతో జీవనం కొనసాగించాలి...

- 1992 - 1995 డిగ్రీ బి.ఏ.బ్యాచ్ గెట్ టుగెదర్ లో పూర్వ అధ్యాపకుల వెల్లడి.
- రాజ్యాంగ పరి రక్షణ కొరకు సంఘీభావ ఉద్యమాల లో
పాల్గొనాలి.ఏ.జె.రమేష్,పూర్వ విద్యార్థి.

భద్రాచలం జనవరి 7 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం లో హరితా హోటల్ లో డిగ్రీ బి. ఏ.బ్యాచ్ (1992 –1995) అపూర్వ కలయిక పూర్వ విద్యార్థి వెంకట్ అధ్యక్షతన జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ అధ్యాపకులు సూరిబాబు రెడ్డి,విజయ్ కుమార్.లు మాట్లాడుతూ డిగ్రీ చదువుకునే రోజులలో అత్యంత చురుకైన,తెలివైన విద్యార్థులుగా మీ బ్యాచ్ ఉన్నదని,వామ పక్ష భావజాలం తో కాలేజీలో కార్యక్రమాల్లో పాల్గొన్న మీరంతా సామాజిక బాధ్యతగా సమాజం లో జరిగే ప్రతి ఘటన పై స్పందన ఉండాలని అన్నారు.మనిషి మెదడు నిరంతరం చలనం లో ఉంటుందని,ఆ మెదడు అభివృద్ధి,పురోగమనం వైపుగా ఆలోచనలు చేయాలని కోరారు.వయసు,ఆరోగ్యం సహకరించకపోయినా మీ ఆహ్వానాన్ని అందుకుని ఇక్కడ కి రావడం చాలా ఆనందంగా ఉన్నదన్నారు.పూర్వ విద్యార్థుల తరపున ఏ.జె.రమేష్ మాట్లాడుతూ ముప్పయి సంవత్సరాల తర్వాత డిగ్రీ బ్యాచ్ అంతా కలవడం కోసం గత మూడు సంవత్సరాలుగా తీవ్ర ప్రయత్నాలు చేశామని అన్నారు.రెండు తెలుగు రాష్ట్రాలలో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా,అనేక ప్రైవేట్.కంపెనీలలోఉద్యోగులుగా,టీచర్లుగా,లెక్చరర్స్ గా,స్వయం ఉపాధి చిరు వ్యాపారులు గా వివిధ వృత్తులలో స్తిరపడ్డారని అన్నారు.ఏ వృత్తిలో స్థిరపడినా మనలను పాలిస్తున్న పాలకుల విధానాలు మన జీవితాలపై ప్రభావం పడుతుందని అన్నారు.దేశం లో అత్యంత ప్రమాదకర పరిస్థితులు నెలకొని ఉన్నాయని,భారత రాజ్యాంగానికి ప్రమాదం వచ్చి పడిందని,వాక్ స్వాతంత్రం హక్కు,నిరసన హక్కు,సమ్మె చేసే హక్కు వంటి హక్కులన్ని హరించుకుపోయే పరిస్థితి దాపురించిందని అన్నారు.మన రాష్ట్రం లో ఇటీవల రంగారెడ్డి జిల్లాలో తుర్క గూడ గ్రామం లో దళిత ఉపాడ్యాయిడితో అయ్యప్ప స్వామి మాల వేసుకున్న విద్యార్థి కాళ్ళు పట్టించి,సభ్య సమాజం సిగ్గుతో తలవంచుకుని నే స్థితిని అసాంఘీక శక్తులు చేశాయని అన్నారు.ఇటువంటి ఘటనలు పట్ల అప్రమత్తంగా ఉండాలని,మనం ఎక్కడ ఉన్నా,స్పందించాలని,భావి తరాలకు భారత దేశాన్ని రక్షించుకునే కర్తవ్యాన్ని నేర్పాలని కోరారు.ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు పూర్వ విద్యార్థి రాజేష్ పటేల్ ఈ కాలం లో డిగ్రీ బ్యాచ్ లో మరణించిన పాఠాలు చెప్పిన కోటేశ్వర రావు ,విద్యార్థులుగా ఉన్న చిదంబరం,వెంకటేష్,కోటేశ్ లకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు.జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు

వాణి,నాగమణి లు నిర్వహించారు.హాజరైన ముప్పయ్ మంది పూర్వ విద్యార్థులఅనుభవాలను,అనుభూతులను వేదికపై పంచుకున్నారు.ఆద్యంతంఆట,పాట లతో కార్యక్రమంనడిచింది.ముగింపుగా కేక్ కట్ చేసి,వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు గంపల శ్రీనివాసరావు,శ్రీదేవి,వాణి నాయకత్వం వహించారు.

చట్టాలపై అవగాహన కల్పిస్తున్న తెలంగాణ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం

తల్లాడ జనవరి 7 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం ఏన్కూర్ గవర్నమెంట్ హాస్పటల్ నందు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం వారు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది యొక్క అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా ఏన్కూరు మండల ఎమ్మార్వో శేషగిరిరావు ఏన్కూరు పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ రఫీ స్టేట్ బ్యాంక్ మేనేజర్ గవర్నమెంట్ డాక్టర్స్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెల్లూరి చిన్న ఏసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కర్న రమణ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ శ్రీదేవి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి కృష్ణవేణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తల్లాడ మండల ప్రెసిడెంట్ గంజాయి కుమారి తదితరులు పాల్గొనడం జరిగినది యొక్క అవగాహన సదస్సు ముఖ్యం చట్టాలపై వాటికున్న హక్కులపై అధికారులు మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం వారు ఆశా వర్కర్లకి ఏఎన్ఎం కి చట్టాలపై చెప్పటం జరిగిన

ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతున్న ప్రజాప్రతినిధులు

- ఏజెన్సీ ప్రాంతంలో గ్రామసభ తీర్మానం లేకుండా ఆలయ అధ్యక్షుడు నీ నిర్మించడాన్ని వ్యతిరేకిస్తున్న తుడుం దెబ్బ నాయకులు
- ఏజెన్సీ ప్రాంతంలో ఆలయ అధ్యక్షులు గా ఇతర కులస్తులను ఎలా నియమిస్తారు
- వెంటనే నూతన కమిటీని రద్దు చేయాలి,కొత్త కమిటీనీ ఆదివాసిలతో ఏర్పాటు చేయాలి

అశ్వారావుపేట,జనవరి–07,(నిజం చెపూతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం వినాయకపురం గ్రామంలో కొలువైయున్న చిలకల గండి ముత్యాలమ్మ తల్లి ఆలయంకి 6 వ తేదీన కొత్త కమిటీని స్థానిక ప్రజా ప్రతినిధులతో నిర్ణయించారు,ఏజెన్సీ ప్రాంతంలో నూతన కమిటీని ఎలాంటి తీర్మానం లేకుండా ఎలా నియమించారు.గ్రామసభ తీర్మానం పెట్టరా,1/70 యాక్ట్ నీ తుంగలో తొక్కుతూ నిర్ణయాలు తీసుకోవడం స్థానిక ఎమ్మెల్యే కి ఎంతవరకు కరెక్ట్ అని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు ప్రశ్నించారు,స్థానిక శాసనసభ్యులు ఆదివాసీ అయ్యుండి ఇష్టానుసారంగా కమిటీలు వేసి ఆలయ అధ్యక్షుడు గా ఆదివాసీలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ఇతర కులస్తులను నియమించడం ఎంత వరకు కరెక్ట్,కొత్తగా వేసిన కమిటీని వెంటనే రద్దు చేయాలి,ఆదివాసులతో కొత్త కమిటీ నియమించాలి,లేనియెడల ఉద్యమాన్ని తీవ్ర తరం చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

సంక్రాంతి పండక్కి కోడి పందాలు కట్టిన కటకటాలే

- అశ్వరావుపేట పోలీస్ స్టేషన్లో 70 మందికి పై గా పిలిచి కౌన్సిలింగ్
- కోడిపందాలు వేసిన పేకాట ఆడిన కేసులు బుక్ చేసి జైలుకు పంపిస్తామని ఎస్సై సూచించారు

అశ్వారావుపేట,జనవరి–07,(నిజం చెపూతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఈరోజు అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గత మూడు సంవత్సరాల నుండి పేకాట మరియు కోడిపందాల కేసులలో ఉన్న నిందితులను ,కోడి కత్తులు ఫతయారు చేయు మరియు కోడికత్తులు కట్టేవారిని అలాగే పేకాట రాయుళ్లను మొత్తం 70 మందిని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రాబోయే సంక్రాంతి పండుగ ఉద్దేశించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించడమైనది. మరియు వారు మళ్లీ భవిష్యత్తులో కోడిపందాలు,పేకాట లలో పాల్గొనకుండా వారిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి బైండోవర్ చేయనైనది. మండల పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎటువంటి కోడిపందాలు కానీ మరియు పేకాటకాని నిర్వహించకూడదని ఒకవేళ నిర్వహించినచో వారిపై చట్టపరంగా తగు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పేకాట మరి కోడిపందాల గురించి సమాచారాన్ని వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా కానీ, లేదా అశ్వరావుపేట ఎస్సై ఫోన్ నెంబర్ 8712682062 కి గాని కాల్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పినారు.

సంక్రాంతి పండుగ సందర్భంగా దమ్మపేట పోలీస్ స్టేషన్ లో 80 మందికి కౌన్సిలింగ్

- పేకాట రాయులకు కోడిపందాలు వేసే వాళ్లకు దమ్మపేట పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ జరిగింది
- కోడిపందాలు వేసినట్టు తెలిసిన పేకాట ఆడిన గెలిచిన కేసులు బుక్ చేస్తామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు

దమ్మపేట,జనవరి–07,(నిజం చెపూతాం)భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఈరోజు దమ్మపెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గత మూడు సంవత్సరాల నుండి పేకాట మరియు కోడిపందాల కేసులలో ఉన్న నిందితులను ,కోడి కత్తులు తయారు చేయు మరియు కోడికత్తులు కట్టేవారిని అలాగే పేకాట రాయుళ్లను మొత్తం 80 మందిని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రాబోయే సంక్రాంతి పండుగ ఉద్దేశించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించడమైనది. మరియు వారు మళ్లీ భవిష్యత్తులో పాల్గొనకుండా వారిని మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి బైండోవర్ చేయనైనది. మండల పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎటువంటి ఆర్గనైజ్డ్ గా కోడిపందాలు కానీ మరియు పేకాటకాని నిర్వహించకూడదని ఒకవేళ నిర్వహించినచో వారిపై చట్టపరంగా తగు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పేకాట మరి కోడిపందాల గురించి సమాచారాన్ని వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా కానీ, లేదా దమ్మపెట ఎస్సై ఫోన్ నెంబర్ 8712682065కి గాని కాల్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పినారు.

నాగుల జ్యోతికి జ్యోతిబాపూలే రాష్ట్ర స్థాయి "మహిళా ప్రతిభ"పురస్కారం

- సన్మానించిన యాదవ సంఘం నాయకులు
- టి వై జె ఏ జిల్లా అధ్యక్షులు మార్తి శ్రనివాసరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ జనవరి 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తొగ్గుడెం పంచాయతీ (పద్మ గూడెం) ప్రాంతానికి చెందిన నాగుల జ్యోతి యాదవ్ బాల్య వివాహాలు, ఆడపిల్లలపై అత్యాచారాల మీద అవగాహన కల్పిస్తూ తోటివారికి సహాయ పడుతు నిత్యం అణగారిన ప్రజలతో మమేకమై సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో నిలుస్తూ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన సందర్భంగ ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలేలి అవార్డును నాగుల జ్యోతి కి అందజేయడం జరిగింది.....ఒక యాదవ బిడ్డగా ఆమె చేస్తున్న సేవా కార్యక్రమాలను ..ఆమె అందుకున్న అవార్డును అభినందిస్తు.... మణుగూరు మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రభ ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా నాగుల జ్యోతి ని సన్మానించడం జరిగింది ఈ సన్మాన కార్యక్రమంలో మణుగూరు మండల యాదవ సంఘం అధ్యక్షులు మరియు టి వై జె ఏ జిల్లా అధ్యక్షులు మార్తి శ్రనివాసరావు యాదవ్..మంగి మల్లిఖార్జున్ యాదవ్ చంద్రకాని వినీల్ కుమార్ యాదవ్ బక్క సుదాకర్ యాదవ్... చీమల లింగయ్య యాదవ్... రావుల కుమారస్వామి యాదవ్... చీమల లింగరాజు యాదవ్... తదితరులు పాల్గొన్నారు

తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జనవరి 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు రాత్రులు ఎందుకు తిరుగుతున్నావు.. రా అని ఓ తండ్రి తన కొడుకును మందలించినందుకు కొడుకు డిగ్రీ కళాశాలలోని ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే మహేష్ అనే ఓ వ్యక్తి కొత్తగూడెంలో ఆటో డ్రైవర్ గా పని చేస్తున్నాడు. అయితే గతంలో ఓ చోరీ కేసు విషయమై మంగళవారం కోర్టు వాయిదా ఉన్న నేపథ్యంలో మణుగూరుకు మూడు రోజుల క్రితం ముందుగానే మణుగూరులోని తన తండ్రి ఇంటికి వచ్చాడని కొంత సమాచారం.అయితే మహేష్ తండ్రి శ్రీశైలం కొడుకుని రాత్రులు ఎందుకు తిరుగుతున్నావని, ఫోన్ ఎక్కడ పెట్టావ్.. తీసుకురా పోరా.! అని మందలించడంతో మహేష్ మనస్థాపానికి గురై మంగళవారం మణుగూరులోని డిగ్రీ కాలేజ్ లో ఓ చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం పై ఇంకా పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు అక్కడకు చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మహిళా అదృశ్యం

కరకగూడెం 07 (నిజం న్యూస్): కరకగూడెంమండల పరిధిలోని ఓ వివాహిత మహిళా అదృశ్యమైన సంఘటన చోటుచేసుకుంది. కరకగూడెం ఎస్సై రాజేందర్ వివరాల ప్రకారం కరకగూడెం గ్రామనికి చెందిన గొగ్గలి. లక్ష్మీ ప్రసన్న 24 సంవత్సరాలు, తమ ఆరు నెలల కుమారుడు గత మూడు రోజులుగా అదృశ్యమయ్యారు. ఆమె కోసం ఎక్కడ వెతికినా కనిపించలేదు. ఫోన్చేస్తే స్విచ్ఆఫ్ వచ్చింది. ఆమె తండ్రి గొగ్గలి రవి ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు. ఎవరికైనా కనిపిస్తే ఈ సెల్ 8712682102 నెంబర్కు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడుపుతూ పట్టుబడితే చర్యలు తప్పవు

- కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ జనవరి 7 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు ఈ రోజు నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.కొత్తగూడెం పట్టణంలోని ప్రదాన కూడళ్ల వద్ద నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను ఆపి వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ రోజు సుమారుగా నంబర్ ప్లేట్లు లేని 40 వాహనాలను ఆపి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తెలిపారు.రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీసులు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.చైన్ స్నాచింగ్ మరియు దొంగతనాలకు పాల్పడే నేరస్తులు ఎక్కువగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను వినియోగిస్తున్నారని, అట్టి నేరాలను అదుపు చేయడం కోసమే నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ ఎస్ఐలు నరేష్,మదార్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ చాలీసా

హుజూర్ నగర్ జనవరి 7 నిజం చెపుతాం న్యూస్ పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవంలో మంగళ వారాన్ని పురస్కరించుకొని 108 మంది మహిళలు 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. దేవాలయంలో ఉన్న ఆంజనేయ స్వామి వారి ఉత్సవమూర్తులను మండపంలో భద్ర పీఠంపై వేంచేసి, తమలపాకులతో అరటి పండ్లతో పూజ నిర్వహించారు. హనుమాన్ చాలీసా ను మహిళలు సామూహికంగా పఠించారు జైశ్రీరామ్, జై శ్రీమన్నారాయణ నామస్మరణతో దేవాలయం మార్మోగింది. పాల్గొన్న మహిళలందరికీ స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి,విజయలక్ష్మి దంపతులు హనుమాన్ కండువాలను అందించారు ఇట్టి కార్యక్రమంలో దేవాలయం ఈ.ఓ గుజ్జుల కొండా రెడ్డి, మహిళలు వంకాయల పద్మ, మాధవరావు, సువర్ణ,గర్రే భారతమ్మ, కృష్ణవేణి, తమ్మన సుజాత, పశ్య పిచ్చమ్మ,విజయలక్ష్మి, వెన్న పద్మ మొదలగువారు పాల్గొన్నారు.

కండ్లకు గంతలు కట్టుకొని ప్రభుత్వానికి నిరసన తెలియ చేస్తున్న బిఆర్ఎస్ శ్రేణులు

- రైతు భరోసా 15000ఇవ్వాలని డిమాండ్..
- మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి జనవరి 7 నిజం చెపుతాంతుంగతుర్తి మండలం రామన్న గూడెం తండ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు ని రసనగా కండ్లకు గంతలు కట్టుకొని ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాటికొండ సీతయ్య మాట్లాడుతూ రైతుభరోసా 15000వేలు వెంటనే అందరి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు అబద్దాల తో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా రానున్న సర్పంచ్. ఎంపీటీసీ ఎన్నికల్లో నాయకులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండాగానీ రాములుగౌడ్. గాజుల యాదగిరి. అంగోతు నరేష్. మాజీ సర్పంచ్ కాంతమ్మ రాములు. విరా నాయక్. సేవ్య నాయక్. బుక్యా ధర్మ నాయక్. బాలు. రవి. మహిళా రైతులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట వరం

- ముఖ్యమంత్రి సహాయనిధిచెక్కు లబ్ధిదారునికి అందజేత..
- మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో.

పాలకవీడు జనవరి 7 నిజం చెపుతాం న్యూస్బీసీఎం. రిలీఫ్ ఫండ్ .పేదలకు వరమని పాలకవీడు మండలం మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ అన్నారు. మండలంలోని గుండెబోయిన గూడెం గ్రామానికి చెందిన భూతరాజు నాగలక్ష్మి నిరుపేద కుటుంబ ఇటీవల బ్రెయిన్ సర్జరీతో హాస్పటల్ లో చికిత్స పొంది సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోవడంతో సహాయ నిధి నుండి మంజూరైన రూ 60.000 చెక్కును మంగళవారం ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర భారీ నీటిపారుదల ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సహకారంతో ఈ చెక్కును బాధితులకు అందజేసినట్లు తెలిపారు. పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకం అమలు చేస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో. యాతం శ్రీనివాస్. ముండ్ల నగేష్. కళ్లెం పుల్ల వెంకట్ నాయడు. సిదా కమల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

జాన్ పహాడ్ దర్గా ఉర్సు సందర్భంగా అభివృద్ధి పనుల ను పరిశీలించిన పంచాయతీ ,రాజ్ ఇ . ఈ.వెంకటయ్య

పాలకవీడు జనవరి 7,(నిజం చెపుతాం న్యూస్) రూరల్, సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్పహాడ్ దర్గా అభివృద్ధికై రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత నిధుల నుండి మంజూరు చేసిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయి, పనులను పంచాయతీ రాజ్ ఇ .ఈ .వెంకటయ్య పనులు పరిశీలన నిమిత్తం వారి విచ్చేసి దర్గా చుట్టూ జరుగుతున్న పనులను పరిశీలించి పనులు తీరుపై వారి సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితులను రాజీ పడవద్దు అని, జాన పహాడ్ దర్గా చుట్టూ జరుగుతున్న పలు పనుల పై సూచనలు చేశారు .

ఇటీవల సూర్యాపేట జిల్లాకలెక్టర్ సమావేశంలో నిర్ణయించిన శాశ్వత అభివృద్ధి పనులు షెడ్లు టాయిలెట్స్ వనం ఏరియాలో ఎక్కడెక్కడ నిర్వహించాలో పరిశీలించి. ఈ పనుల నిమిత్తం సుమారుగా 6 షెడ్లు నాలుగు టాయిలెట్ బాక్సులు, ఇతర పనులు డ్రైనేజీ ఎస్టిమేట్ తయారు చేసి జిల్లా కలెక్టర్ కి నివేదిక ఇస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ .వి. సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీనాయకులు మోతిలాల్ నాయక్, డి .ఈ.కోటిరెడ్డి ,ఏ .ఈ .ప్రదీప్, నాగయ్య, శ్రీకాంత్, శేషు, ప్రేమ్ కుమార్, రాణి ,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

వెయ్యి గొంతుల లక్ష డప్పుల రథయాత్ర ప్రారంభానికి సూర్యాపేటకు బయలుదేరిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నేరేడుచర్ల జనవరి 7 నిజం చెపుతాంన్యూస్: వెయ్యి గొంతులు లక్ష డప్పులు రదయాత్ర ప్రారంభానికిసూర్యాపేట జిల్లా కేంద్రానికి బయలుదేరిన నేరేడుచర్ల ఎంఆర్పిఎస్ నాయకులు నేరేడు చర్ల ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఇంజమూరి మల్లయ్య మాదిగ జెండా ఊపి ప్రారంభిస్తూ ఏ.బీ.సీ .వర్గీకరణ ఎమ్మార్పీఎస్ అంతిమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఎడవల్లి చంద్రయ్య మాదిగ, ఉపేందర్ మాదిగ, కల్లూరు మాజీ సర్పంచ్ నాగరాజు, దొరపల్లి వెంకటేశ్వర్లు కాంతయ్య,ఇంజమూరి పున్నయ్య , నందిపాటి ఇందూజ, కల్లూరు గ్రామ కాంగ్రెస్ ఎమ్మార్పీఎస్ నాయకులు రవి తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

సీఎం .రిలీఫ్. ఫండ్. చెక్కును లబ్ధిదారునికిఅందజేసిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,నూకల సందీప్ రెడ్డి

నేరేడుచర్ల జనవరి 7, నిజం చెపుతాంన్యూస్: నేరేడుచర్ల మున్సిపాలిటీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి మాట్లాడుతూ సీఎం. రిలీఫ్ పండు పేదల పాలిటి వరం అని మున్సిపాలిటీ పరిధిలోని రామపురంనికి చెందిన వేముల బాలు అనారోగ్యఆ సమస్య వల్ల వైద్య ఖర్చులు నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 34, 500 రూపాయలు అందించడం జరిగింది .మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారుకు వేముల బాలుకు అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ కౌన్సిలర్ నాగయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పాల్వాయి కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు గుంటూరు శ్రీనివాస్ ,ఇంజమూరి పున్నయ్య, మెండే జాన్, పులి కృష్ణ రావిరాల సురేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ దాడి హేయమైన చర్య

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబ

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 7 నిజం చెపుతాంతెలంగాణ రాష్ట్ర బిజెపి ఆఫీస్ పైన కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ మూర?పు ఆలోచన విధానానికి నిదర్శనమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు ఎంపీ వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పినప్పటికీ పోలీసులు అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో అధికారంలో ఉన్న అనే అహంకారంతో వ్యవహరిస్తుందని దేశంలో అనేక చోట్ల బిజెపి అధికారంలో ఉన్నదని బిజెపి శ్రేణులు కూడా తొందరపడితే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నాయకులను రక్షించడం ఎవరివల్లా కాదని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్ కత్తుల నరేష్ అంబటి రమేష్ ఉప్పుల లింగయ్య నారాయణదాసు పండు బొంకురి నవీన్ తదితరులు పాల్గొన్నారు

బీజేపీ కార్యాలయంపై దాడిని ఖండించిన హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి

హుజూర్ నగర్ జనవరి 7 నిజం చెపుతాం న్యూస్ ప్రియాంకగాంధీపై బీజేపీ నేత వ్యాఖ్యల పట్ల నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ నాంపల్లి లోని బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించి బీజేపీ నేతలపై దాడులు చేయడాన్ని భారత జనతా పార్టీ హుజూర్ నగర్ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షుడు ఇంటి రవి మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నామని మదంతో ఇలాంటి చిల్లర వేషాలేస్తే భారత జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమై గుండాల మాదిరిగా వ్యవహరిస్తే తరిమి తరిమి కొడతామని అన్నారు భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ముందు కాంగ్రెస్ పార్టీ చిల్లర వేషాలు పనిచేయవని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,గోపి,విజయ్, కంటు

నాగరాజు, నరసింహ, సాయి, సిసింద్రీ, నగేష్, ఉపేందర్, బలవంత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

బూరుగడ్డ దేవాలయంలోపంచామృత అభిషేక కార్యక్రమం

హుజూర్ నగర్ జనవరి 7 నిజం చెపుతాం న్యూస్ధనుర్మాసం 23వ రోజు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, ఆరాధన, ఉదయం 9 గంటలకు మంజలి ఉత్సవం లో బాగంగా శ్రీగోధా అమ్మవరి ఉత్సవ మూర్తికి పంచామృత అభిషేకములు తదుపరి సేవకలం, 23వ పాసుర పఠనం తాత్పర్య అర్థము తదుపరి క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి మంగళవారము సందర్భంగా అకుపూజా కార్యక్రమం. వడమాల. పులిహోర ప్రసాదాలతో నివేదన కార్యక్రమం ఆరగింపు మంగళా శాసనము. తీర్థ ప్రసాదా వినియోగం జరిగినదిఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు గంధం అంజయ్య. తిపిరిశెట్టి హరీష్ కుమార్. మేరిగా కవిత. వేముల నరసింహారావు. కోల కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు. మరియు మంత్రి ప్రగడ వెంకటేశ్వరరావు , యరగాని గోపాలం, యరగాని పూర్ణ, కొత్త ప్రవీణ్ గుప్తా, సురభి సైదులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు ఓరుగంటి గణేష్, బ్రహ్మం, ముడుంబై లక్ష్మి, లక్ష్మి. విజయ రెడ్డి, నాగమణి. పుష్ప. కల్పన అనురాధ, సక్కుబాయమ్మ, ఎలమంచమ్మ, సావిత్రమ్మ మరియు ఆలయ సిబ్బంది అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు

హమాలీల పక్షాన మంత్రి ఉత్తమ్ నిలిచినందుకు ధన్యవాదాలు

హుజూర్ నగర్ జనవరి 7 నిజం చెపుతాం న్యూస్ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ సమ్మె చేస్తున్న సివిల్ సప్లై హమాలీల పక్షాన మంత్రి ఉత్తమ్ నిలిచినందుకు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ లు ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం సివిల్ సప్లై హమాలీల కూలి రేట్లు పెంచుతూ ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేయగా సమ్మెను విరమించారు. హుజూర్ నగర్ లోని సమ్మె దీక్ష శిబిరం వద్ద స్వీట్లు పంపిణీ చేసుకుని ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం జరిపిన చర్చలకు అనుగుణంగా సివిల్ సప్లై హమాలీలకు న్యాయం చేయాలన్నారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, జక్కుల శ్రీనివాస్,హమాలీ సంఘం నాయకులు భానోత్ సైదులు, పండుగ వెంకన్న, జక్కుల మల్లయ్య, బాలాజీ, శీలం వెంకన్న, తోట లక్ష్మయ్య, చింతకాయల పిచ్చయ్య, చింతకాయల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎస్సై ఐ ముత్తయ్య

హుజూర్ నగర్ జనవరి 7 నిజం చెపుతాం న్యూస్ జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల ప్రకార నేషనల్ రోడ్ సేఫ్టీ మంత్ ప్రోగ్రాంలో భాగంగా కొత్త బస్టాండ్ దగ్గర ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించడం వలన కలిగే ఉపయోగాలు వివరించడం జరిగింది అదేవిధంగా ప్రతి ఒక్క వాహనదారుడు తప్పకుండా వాహనం యొక్క ఆర్ సి, లైసెన్స్ కలిగి ఉండాలని సూచించడం జరిగింది, మరియు వాహనదారులతో హెల్మెట్ తప్పక దరిస్తామని ప్రమాణం కూడా చేయించడం జరిగింది, ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ఎస్సై . ఐ ముత్తయ్య తో మరియు, సిబ్బంది శ్రీనివాస్, ఉపేందర్, జహీర్, కాశయ్యలు తదితరులు పాల్గొన్నారు

కంప్యూటర్ల పరిజ్ఞానం పెంచుకొని నైపుణ్యం సాదించాలి

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిసత్యనారాయణ: జనవరి 07(నిజం చెబుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలం గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు కంప్యూటర్ల పరిజ్ఞానం పెంచుకొని నైపుణ్యాలు పెంపొందించుకుని ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాలు సులభంగా అవగతం చేసుకోవడానికి కంప్యూటర్ లు సరఫరా చేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు.మంగళవారం తన చాంబర్లో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేసే కంప్యూటర్ల టెండర్ ప్రక్రియ కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన ప్రారంభించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలకు కంప్యూటర్లు సరఫరా చేయడానికి ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, మహబూబబాద్, అదిలాబాద్ 11 మంది ఏజెన్సీ దారులు టెండర్లు దాఖలు చేశారని, టెండర్లలో చూపిన రేట్లు కాక అతి తక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు కంప్యూటర్ లు సరఫరా చేయడానికి కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదించడం జరిగిందని,టెండర్ సమయంలో చూపిన కంప్యూటర్ క్యాటలాగ్ ప్రకారము ఏసర్ కంపెనీ 75.హెచ్ పి కంపెనీకి సంబంధించిన14 కంప్యూటర్లు మాత్రమే 20 ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయాలని, నిబంధనలకు అతిక్రమించి వేరే కంపెనీల కంప్యూటర్లు సరఫరా చేసినట్లు మా దృష్టికి వస్తే ఏజెన్సీలను రద్దు చేయడమే కాక శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏ సీఎంవో రమణయ్య, ఏటీడీఓ అశోక్ కుమార్, డి ఎం జి సి సి సమ్మయ్య, రమణ మూర్తి మరియు వివిధ ఏజెన్సీదారులు తదితరులు పాల్గొన్నారు.